



నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం

శనివారం 12, జూలై, 2025






# కంపు కొడుతున్న బస్ స్టాండ్

- పందులకు కుక్కలకు ఆవాసంగా బస్ స్టాండ్ ఆవరణ
- అధికారుల తీరుపై విమర్శలు

వివరాలు 2 లో..

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ : ప్రభుత్వం ఫ్రీ బస్సు సౌకర్యం కల్పిస్తే వియ్యం బంజర బస్టాండ్ ఫ్రీగా రోగాలను ప్రయాణికులకు అంటిస్తుంది. విఎం బంజర్ బస్ స్టాండ్ లోకి వెళ్లాలంటే ప్రయాణికులు ఇబ్బంది పడుతున్నారు. తప్పని పరిస్థితిలో ముక్కులు మూసుకొని బస్‌ల కోసం వేచిచూస్తున్నారు ప్రయాణికులు. నిత్యం వేలాది మంది ప్రయాణికులు వందల సంఖ్యల బస్సులలో వి ఎం బంజర్ బస్ స్టాండ్ నుండి ప్రయాణాలు సాగిస్తున్నారు. విఎం బంజర్ బస్ స్టాండ్ రెండు జాతీయ రహదారులు కలిసే జంక్షన్ కావడంతో రెండు రాష్ట్ర రాజధానులకు వెళ్లేందుకు ముఖ్య కూడలితో ప్రయాణికుల రద్దీ ఎక్కువ గానే ఉంటుంది. దూరప్రాంత ప్రయాణికులు, ప్రభుత్వ ఉద్యోగులు, కళాశాల, పాఠశాలల విద్యార్థులతో బస్ స్టాండ్ రద్దీ ఎక్కువగానే ఉంటుంది.




## సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం...

**రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

- వ్యవసాయంలో ఎరువులు, రసాయనాల వాడకం తగ్గించాలి
- సేంద్రియ మార్కెట్ ఏర్పాటుపై విస్తృత ప్రచారం కల్పించాలి
- సేంద్రియ మార్కెట్ నందు ప్లాస్టిక్ వాడకం నిషేధం
- ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి సీసీ రోడ్లు, డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, సేంద్రీయ మార్కెట్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల

7లో



## జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మొబైల్ హాస్పిటల్, అంబులెన్స్ ప్రారంభం

**హాజరైన భద్రాచలం ఎమ్మెల్యే ,జిల్లా కలెక్టర్**

చర్ల,సూర్య (మేజర్ న్యూస్)- మండలంలోని చత్తీస్గడ్ రాష్ట్ర సరిహద్దు గ్రామమైన పూసుగుప్ప గ్రామంలో రూ 1కోటి వ్యయం తో నిర్మితమైన మొబైల్ హాస్పిటల్, అంబులెన్సు సేవలు ప్రారంభమయ్యాయి. శుక్రవారం మొబైల్ హాస్పిటల్, అంబులెన్స్ సేవలను భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, జిల్లా కలెక్టర్ జితేష్.వి పాటిల్,ఎస్పీ రోహిత్ రాజు హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సారథ్యంలో పోలీస్ శాఖ విశేష సేవలను అందిస్తుందన్నారు. పూసుగుప్ప గ్రామ పరిసర ప్రాంతాల్లో ఎవరికైనా అత్యవసర చికిత్స అవసరమైతే భద్రాచలం, కొత్తగూడెం పట్టణాలకి వెళ్లడానికి ఒకప్పుడు సరైన రహదారి కూడా లేదని, కానీ ఇప్పుడు ఇదే పూసుగుప్ప గ్రామానికి చర్ల నుండి అరగంట వ్యవధిలోనే చేరుకునే విధంగా

2లో



## జర్నలిస్టుల ఇళ్ల స్థలాల సమస్యను పరిష్కరించండి

- కలెక్టర్‌కు విన్నవించిన ఖమ్మం జర్నలిస్టులు
- సానుకులంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేట్టి
- ఎంపి రేణుకచౌదరి,జిల్లాఇంచార్జ్ చల్లా వంశీచంద్ రెడ్డిలకు కూడా మొరపెట్టుకున్న జర్నలిస్టులు

వివరాలు 2 లో..

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్) : సుదీర్ఘంగా పెండింగ్ లో ఉన్నఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం ఖమ్మం నగరంలోని పలువురు జర్నలిస్టులు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశేట్టిని కలిసి విన్నవించారు. కొత్తగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన తరువాత ఖమ్మం సెగ్మెంట్లో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల ఇళ్ళ సమస్యపై కలెక్టర్ కు మెమోరాండంను సమర్పించారు. గత బి ఆర్ ఎస్ ప్రభుత్వ హాయంలో ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల, రఘునాధపాలేం మండలం వివెకంటాయపాలేం రెవెన్యూ గ్రామాల పరిధిలో పలు సర్వే నెంబర్లో 23.02 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని ఖమ్మం అసెంబ్లీ నియోజకవర్గంలోని జర్నలిస్టులకు కేటాయించిందని దీనికి అప్పటి ప్రభుత్వ క్యాబినెట్ అమోద ముద్ర వేసిన తరువాత ప్రభుత్వం జీవోనూ కూడా జరిచేసిందని ఈ లోగా ఎన్నికల కోడ్ రావడంతో అప్పట్లో ఆ పక్రియ నిలిచిపోయిందని కలెక్టర్‌కు వివరించారు.

# జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యను పరిష్కరించండి





మొదటి పేజీ తరువాయి

రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18 నెలలు గడుస్తున్న జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడం లేదని పలువురు జర్నలిస్టులు తమ అవేదనను కలెక్టర్ కు వివరించారు. హైద్రాబాద్ నగరంలోని జవహార్ లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి సంబంధించి సుప్రింకోర్టు తీర్పు ఇస్తే దానిని కూడా ఖమ్మం జర్నలిస్టు హౌజింగ్ సోసైటికి అన్వయించి ఒక సాకుగా చూపిస్తూ పెండింగ్ లో పెట్టి నాన్చుతున్నారని,ఇది సి ఎం హామి క్రింద జారీ అయిన జివో కనుక మరోసారి మా సమస్యను పరిష్కరించి ఖమ్మం సెగ్మెంట్లో ని జర్నలిస్టులకు న్యాయం చేయాలని కలెక్టర్ కు విజ్ఞప్తి చేశారు. దీనికి కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ జర్నలిస్టులకు ఇళ్ళ స్థలాలు ఇవ్వడానికి క్రషి చేస్తామని,ఫైల్ ను తెప్పించుకొని స్టడి చేస్తానని హామి ఇచ్చారు. న్యాయపరమైన అంశాలను కూడా పరిగణలోకి తీసుకుంటామన్నారు.

### రేణుకచౌదరి, వంశీచంద్ రెడ్డిలకు కూడా జర్నలిస్టుల వినతిపత్రాలు

ఖమ్మం అసెంబ్లీ నియోకవర్గంలోని జర్నలిస్టుల ఇళ్ళ స్థలాల సమస్యపై శుక్రవారం ఖమ్మం నగరంలోని జిల్లా కాంగ్రెస్ కార్యాలయం లో రాజ్యసభ సభ్యురాలురేణుకచౌదరి,ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్,మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీ చంద్ రెడ్డి లను కూడా ఖమ్మం జర్నలిస్టులు కలిసి వినతిపత్రాలను అందజేశారు. కాంగ్రెస్ మ్యానిఫెస్టో లో కూడా జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలను అందిస్తామనే హామి ఇచ్చారని,గత ప్రభుత్వం జారీచేసిన జి వోను ప్రస్తుత ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారని వెంటనే ఈ సమస్యను పరిష్కరింపజేయాలని జర్నలిస్టులు రేణుకచౌదరికి,వంశీచంద్ రెడ్డి లకు విన్నవించారు దీనికి తీవ్రంగా స్పందించి ఇరువురు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామిలన్నింటిని ఒక్కొక్కటికి నెరవేర్చుకుంటూ వస్తున్నామని,జర్నలిస్టుల ఇళ్ళ సమస్యను కూడా త్వరగా పరిష్కారం అయ్యేందుకు శాయశక్తులా క్రషి చేస్తామని హామి ఇచ్చారు. పై కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) ఖమ్మం జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వర రావు,స్థంభాద్రి జర్నలిస్టుల హౌజింగ్ సోసైటి అధ్యక్షులు కనకం సైదులు,టిజెఎఫ్ జిల్లా కార్యదర్శి చిర్రా రవి,సీనియర్ జర్నలిస్టు,ఆంధ్రజ్యోతి బ్యూరో చీఫ్ నలజాల వెంకట్రావ్ ,టియుడబ్ల్యుజె (ఐజెయు)నగర అధ్యక్ష కార్యదర్శులు మైసాపాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ,జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా ఉపాధ్యక్షులు మామిడాల భూపాల్ రావు,వివిధ సంఘాల నాయకులు జనార్ధనాచారి,పసుపులేటి సత్యనారాయణ, పగడాల మధు ,కళ్యాణ్,హరీశ్ కొరికుప్పుల రాంబాబు, కళ్యాణ చక్రవర్తి,జగదీశ్,రవి,గోసుల నాగేశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# కంపు కొడుతున్న బస్ స్టాండ్

మొదటి పేజీ తరువాయి



ఇది ఇలా ఉండగా బస్టాండ్ ప్రాంగణంలో దుర్వాసనతో ప్రయాణికులకు ముక్కు మూసుకుని బస్సుల కోసం వేచి చూడవలసి వస్తుందని ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బస్టాండ్ చుట్టుపక్కల ఎక్కడ చూసినా చెత్త చెదారంతో పేరుకుపోయి పరిశుభ్రత లోపం కొట్టొచ్చినట్టుగా కనిపిస్తుంది. క్యాంటీన్ డ్రైనేజీ, ప్రయాణికులు ప్రాంగణంలోనే టాయిలెట్ కి వెళుతుండడంతో దుర్వాసన వెదజల్లుతుందని ప్రయాణికులు వాపోతున్నారు. అంతేకాకుండా పందులకు, కుక్కలకు బస్టాండ్ ప్రాంగణాన్ని ఆవాసాలుగా చేసుకున్నాయి. గురువారం రాత్రి డ్రైనేజీ లోని బురద మొత్తం బస్టాండు లోకి చేరడంతో దుర్గంధంతో ప్రయాణికులు నానా అవస్తలు పడ్డారు. డ్రైనేజీ బురదను తీసి బస్టాండ్ ఆవరణంలో వేయడంతో పందులు లు గుంపులుగా వచ్చి బురదలో ఉంటున్నాయి. నెలకు రూ. 18వేలు నుండి రూ. 19 వేలు టెండర్లలో దక్కించుకున్న సదరు కాంట్రాక్టర్ టాయిలెట్ క్లీనింగ్, పరిసరాల శుభ్రత నిమిత్తం ఆర్టీసీ సమస్త అప్పగించింది. అయినా బస్టాండ్ ఆవరణంలో అపరిశుభ్రత తాండవిస్తుంది. డ్రైనేజీ మురికి నీరు చేరడంతో దోమలతో ప్రయాణికులు ఇబ్బందులకు గురవుతున్నారు. అసలే వర్షాకాలం సీజన్ వ్యాధులు ప్రబలే సమయంలో బస్టాండ్ ఆవరణం శుభ్రత లోపించి దోమల ఉత్పత్తి అయి ప్రాణాంతక వ్యాధులు ప్రభలే అవకాశం ఉందని స్థానిక ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై గతంలో పలు వార్త ప్రచురించినా నిమ్మకు నీరెత్తినట్లుగా అధికారులు వ్యవహరించడం స్థానికల్లో పలు విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఆర్టీసీ ఉన్నతాధికారులు స్పందించి పారిశుధ్యం పై, బస్టాండ్ నిర్వహణపై చర్యలు చేపట్టాలని స్థానిక ప్రజలు ప్రయాణికులు కోరుతున్నారు.

# జిల్లా పోలీసు శాఖ ఆధ్వర్యంలో మొబైల్ హాస్పిటల్, అంబులెన్స్ ప్రారంభం





మొదటి పేజీ తరువాయి

రహదారిని, ఇప్పుడుఈ హాస్పిటల్ని ప్రారంభించడంలో చర్ల పోలీసుల కృషి ఎంతగానో ఉందన్నారు. ఆదివాసీ ప్రజల సంక్షేమం కోసం ఏర్పాటు చేసిన ఈ ఆసుపత్రి సేవలను పరిసర ప్రాంతాల ప్రజలు ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున అందవలసిన సంక్షేమ పథకాలు కానీ,అభివృద్ధి కార్యక్రమాలు గానీ ఆదివాసీ ప్రజలకు అందజేయడంలో జిల్లా పోలీసుల కృషి అభినందనీయం అన్నారు. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలను అందించడమే లక్ష్యంగా జిల్లా అధికార యంత్రాంగం పనిచేస్తుందని తెలిపారు. అనంతరం ఎస్పీ మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పోలీస్ శాఖ ఏజెన్సీ ప్రాంతవాసులకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని తెలిపారు. ఎలాంటి సమస్యలున్నా సంబంధిత అధికారులతో మాట్లాడి వాటిని పరిష్కరించడం లో స్థానిక పోలీసు అధికారులు ఎల్లప్పుడూ ఆదీవాసీ ప్రజలకు అందుబాటులో ఉంటారని తెలిపారు. రాబోయే వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరూ తమ తమ ఆరోగ్యాల పట్ల జాగ్రత్తలు వహించాలని సూచించారు. సరిహద్దు చత్తీస్గడ్ రాష్ట్ర గ్రామాలైన రాంపురం, భీమారం గ్రామాల ప్రజలు కూడా ఈ ఆసుపత్రి సేవలను వినియోగించుకోవాలని ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం అంబులెన్స్ వాహన సేవలను ప్రారంభించారు. ఇటీవల పూసుగుప్ప నుండి రాష్ట్ర సరిహద్దు వరకు నూతనంగా నిర్మితమైన బీటి రోడ్డును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ,చర్ల ఇన్స్పెక్టర్ రాజు వర్మ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్స్ చెన్నూరి శ్రీనివాస్, ఈ . శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ, ఇతర అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# జనరల్ ఎన్నికలను తలపించేలా పాఠశాలలో స్కూల్ పీపుల్ లీడర్ ఎన్నిక

**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ మండలం లోని జగన్నాథపురం ఉన్నత పాఠశాలలో శుక్రవారం ప్రజాస్వామ్య పద్ధతిలో జనరల్ ఎన్నికలు ఏ విధంగా నిర్వహిస్తారో ఆ పద్ధతిలో స్కూల్ పీపుల్ లీడర్ ( ఎస్. పి. ఎల్) ఎన్నికలు నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎంఈఓ అయిన ఏ శ్రీరామ్మూర్తి ఆధ్వర్యంలో ఈ ఎన్నికలు నిర్వహిం చారు. ప్రజాస్వామ్యంలో ఎన్నికలు ఏ విధంగా జరుగుతాయి అనే విషయాన్ని విద్యార్థులకు తెలియ చెప్పాలనే ప్రధాన ఉద్దేశం తో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు అంతా కలిసి ఈ ఎన్నికను చేపట్టారు. 10వ తేదీన ఎస్ పి ఎల్ గా పోటీచే పోటీ చేసే అభ్యర్థులు ఎంతమంది గుర్తించి వాళ్ళను ప్రచారం చేసుకోమని చెప్పి శుక్రవారం ఆడపిల్లలకు మగ పిల్లలకు వేరువేరుగా పోలింగ్ బూత్లను ఏర్పాటు చేసి జనరల్ ఎన్నికల్లో పోలింగ్ కేంద్రంలో ఏ విధంగా ఏర్పాట్లు ఉంటాయో అదేవిధంగా ప్రత్యేకంగా బ్యాలెట్ పేపర్లను ముద్రించి పోటీ చేసిన ఆరుగురు అభ్యర్థులు తో కూడిన బ్యాలెట్ పేపర్ ను తయారు చేశారు. ఎంతమంది విద్యార్థులు ఓటు హక్కు వినియోగించుకుంటున్నారో వారందరూ కూడా తప్పనిసరిగా ఆధార్ కార్డును తీసుకొని వచ్చి మరి విద్యార్థులు అంతా పాఠశాలల్లో ఉన్న 187 మంది విద్యార్థులంతా ఈ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఓట్ల ప్రక్రియ ఉదయం 10:45 మొదలై సాయంత్రం మూడున్నర గంటలకు ముగిసింది అనంతరం హెూటల్ లెక్కింపు నిర్వహించారు. ఓట్లు వేసిన తర్వాత కౌంటింగ్ ను నిర్వహించారు. ఈ ఎన్నికల్లో పోటీ చేసిన ఆరుగురు అభ్యర్థుల్లో పదో తరగతి తెలుగు మీడియం కు చెందిన లకావత్ చరణ్ అభ్యర్థికి 67 ఓట్లు పడగా, పదవ తరగతి ఇంగ్లీష్ మీడియం చెందిన దార్ల భాగ్యశ్రీకి 33 ఓట్లు నమోదు అయ్యాయి. ఎస్పీఎల్గా లకావత్తు చరణ్ను ఎన్నికల అధికారులు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బాల్య, భవాని శ్రీనివాస్ పాపారావు, కావూరి శ్రీనివాసరావు, వెంకట్రెడ్డి, యువతి మని,దుర్గా శైలజ, తదితరులు పాల్గొన్నారు.





# మండలంలో యూరియ కొరత లేదు

### జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు



**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గుండాల మండలం లో సరిపడ యూరియ అందుబాటులో ఉన్నదని రైతులు ఆందోళనకు గురి కావద్దని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వి బాబురావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని పిఎసిఎస్ గోదాంలో యూరియా నిల్వలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గోదాంలో 25 మెట్రిక్ టన్నుల యూరియ అందుబాటులో ఉన్నదని తెలిపారు. రైతులు దశల వారిగా అవసరం మేరకు యూరియ కొనుగోలు చేయడం తో పాటు వాడకంలో నియంత్రణ పాటించాలని సూచించారు. నానో యూరియ, నానో డీఏపీ వాడకం ఆవశ్యకతను రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి వెంకటరమణ, ఏఈఓ లు లెనిన్, బాలరాజు, పిఎసిఎస్ సీఈవో యాకూబ్ పాషా తదితరులు పాల్గొన్నారు.

సూర్య www.suryaa.com

శనివారం 12, జూలై, 2025

# పలు కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే కోరం

## ఆండగా ఉంటానని హామి... ఆర్ధిక సహాయం అందజేత





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** – ఇల్లందు మండలం బొజ్జాయి గూడెం గ్రామ పంచాయితి, కొల్లాపురం గ్రామం కు చెందిన చీమల ప్రవీణ్ కుమార్ గత కొద్ధి రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మరణించగా శుక్రవారం వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే కోరం కనకయ్య పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన మరో వ్యక్తి కోరం వంశీ కొద్ధి రోజుల క్రితం మరణించిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి అండగా ఉంటానని హామి ఇచ్చి ఆ కుటుంబాలకు ఆర్ధిక సహాయాన్ని అందించారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఇల్లందు మండలం మాజీ వైస్ ఎంపిపి మండల రాము,మాజీ ఎంపిపి మోకాళ్ళ వెంకటమ్మ,మండల ప్రధాన కార్యదర్శి అరెం కిరణ్,మాజీ సర్పంచ్ లు చీమల వెంకటేశ్వర్లు,తాటి పద్మ,పాయం స్వాతి,ఇల్లందు నియోజకవర్గం యూత్ ఉఫాధ్యక్షులు ఈసం లక్ష్మణ్, దండుగుల శివ, బండి ఆనంద్, ప్రసన్నకుమార్‌యాదవ్, చీమల కుమారి, చీమల గొపాల్, మండల వెంకన్న తదితరులు ఉన్నారు.

# ఘనంగా కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)**– కొత్తగూడెం బీజేపీ పట్టణ కమిటీ, ప్రధాన కార్యదర్శులు,గుంపుల మహేష్, కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో కేంద్ర హెూం శాఖ మంత్రి బండి సంజయ్ జన్మదిన వేడుకలు శు క్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అధ్యక్షుడు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరైయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర హెూమ్ శాఖ సహాయ మంత్రి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు మాజీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీజేపీ కార్యకర్తల గుండె చప్పుడు బండి సంజయ్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసారు. గత 30 సంవత్సరాల నుండి బండి సంజయ్ తోటి ఉన్న అనుబంధాన్ని కార్యకర్తలకు వివరించారు.నిబద్ధతతో పార్టీకి పనిచేస్తే ఎవరైనా ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని దానికి ఉదాహరణ బండి సంజయ్ని కార్యకర్తలను ఉద్దేశించి అన్నారు.ఈ సందర్భంగా మిఠాయిలు పంచి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పార్లమెంట్ కో– కన్వీనర్ జల్లారపు శ్రీనివాస్,జిల్లా నాయకులు ఆగుళ్ల వీరేశలింగం,పట్టణ ఉపాధ్యక్షుడు బానోత్ రాంబాబు నాయక్,పట్టణ మహిళా మోర్చా అధ్యక్షురాలు గూడా విజయ, బి కళ్యాణ్.ఆకుల కృష్ణ,గోపి,రాజు,సుజాత, చంద్రశేఖర్, రమేష్, పార్టీ అభిమానులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం సేవలు విస్తృతం కావాలి

## సింగరేణి గుర్తింపు సంఘం నేత ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య(మేజర్ న్యూస్)**– లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన కార్యవర్గం సామాజిక సేవలో ముందుండాలని ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే విధంగా కృషి చేయాలని సింగరేణి గుర్తింపు సంఘం నేత ఏరియా వైస్ ప్రెసిడెంట్ రజాక్ పిలుపునిచ్చారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో భాగంగా పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం నూతన అధ్యక్షులు లగడపాటి రమేష్ చంద్, ట్రెజరర్ జయకుమార్, నరేంద్రుల రుషి, పల్లపోతు శ్రీనివాస్, కూరా శ్రీధర్ కాంగ్రెస్ నాయకులు ఎస్ కే .గౌస్, పోశం శ్రీనివాస్, మల్లారపు కొమరయ్య, సీతారామ్, ఐ. రాజేశ్వరావు, మల్లయ్య, నాగరాజు, గోరె బాబు, నజీర్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బీసీలకు 42% రిజర్వేషన్ల ఖరారుపై కొత్తగూడెంలో సంబరాలు

## సీఎం, మంత్రుల చిత్రపటాలకు పాలాభిషేకం చేసిన కాంగ్రెస్ నేతలు



**కొత్తగూడెం ఆర్ సి,సూర్య (మేజర్ న్యూస్)** – బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకున్నదని మాజీ జెడ్పి చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న పేర్కొన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ఖరారు చేస్తూ రాష్ట్ర ప్రభుత్వంతీసుకున్న నిర్ణయం నేపథ్యంలో కొత్తగూడెం రైల్వేస్టేషన్ కూడలిలో పండగ వాతావరణం నెలకొంది. శుక్రవారం రైల్వేస్టేషన్ కూడలిలో కాంగ్రెస్ నేతల ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ,డిప్యూటీ సీఎం మల్లుభట్టి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరావు, ఎంపి రామసహాయం రఘు రాంరెడ్డి సహా కాంగ్రెస్ అగ్రనాయకుల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్నది బీసీల రాజ్యమేనని, బీసీలు అన్ని రంగాలలో రాణించి దేశానికి గొప్ప పేరు తీసుకురావాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ మాట ఇస్తే మడమ తిప్పదని, కామారెడ్డిలో బిసి డిక్లరేషన్ సందర్భంగా ఇచ్చిన మాటకు కట్టుబడి రాజకీయ చరిత్రలోనే సంచలనం రేకెత్తించే గొప్ప సాహసోపేతమైన 42 శాతం బీసీలకు రిజర్వేషన్ నిర్ణయాన్ని అమలు చేయబోతున్నామన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు ఎంత క్లిష్టమైన సరే వాటిని అమలు చేస్తున్నామని, సామాజిక అసమానతలను నిర్మూలించేందుకు 42 శాతం బీసీల రిజర్వేషన్ ఒక శిలా శాసనమని అన్నారు. కులగణనపై భారత్ జోడో యాత్ర సందర్భంగా అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం దేశానికే నేడు కులగనణన ఆదర్శంగా నిలిచిందన్నారు. పదేళ్ల టిఆర్ఎస్ పాలనలో బీసీ లకు ఎం చేశారో చెప్పుకోలేని కెసిఆర్, జాగృతి నాయకురాలు ఎమ్మెల్సీ కవిత బిసిల రిజర్వేషన్ పై కాంగ్రెస్ పార్టీని విమర్శించడం హాస్యాస్పదంగా ఉందని, లిక్కర్ స్కాంలో చిక్కుకుని జైలు పాలైన వాళ్ళు కూడా నీతులు చెబుతుంటే వినాల్సిన దౌర్భాగ్య పరిస్థితి దాపురించిందని విమర్శించారు. బీసీలపై చిత్తశుద్ధితో కాంగ్రెస్ అధిష్టానం ఢిల్లీలో జంతర్మంతర్ వద్ద బీసీ కులగణన తదితర రిజర్వేషన్ అంశాలను పురస్కరించుకొని ఆందోళన కార్యక్రమాలు కూడా చేపట్టిన విషయాన్ని వారు గుర్తు చేశారు. కాంగ్రెస్ పార్టీకి బీసీలపై పూర్తి చిత్తశుద్ధి ఉందని, బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కోసం కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, తుమ్మల నాగేశ్వరావు, ఎంపి రామసహాయం రఘు రాంరెడ్డి, టీపీసీసీ చీఫ్ ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ తదితర నాయకులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు చీకటి కార్తీక్, కోనేరు పూర్ణ చందర్ రావు, సోసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, రైల్వే బోర్డు సభ్యులు శ్రీనివాస్ రెడ్డి, ఐఎన్టియుసి వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, టెలికాం బోర్డు సభ్యులు బోదాసు కనకరాజు, మాజీ ఏఎంసీ చైర్మన్ భూక్యా రాంబాబు, సుజాతనగర్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, చుంచుపల్లి మండల మాజీ అధ్యక్షులు కున్సోత్ కిషన్, ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాశ్, ఓబీసీ సుజాత నగర్ అధ్యక్షులు కసనబోయిన లక్ష్మణ్, మాజీ కౌన్సిలర్లు తలుగు అనిల్, మసూద్, కాంగ్రెస్ పార్టీ నాయకులు సుందర్ రాజు, మాధవ్ రావు, జానీభాయ్, సుందర్ లాల్ కోరి, బండ వెంకటేశ్వర్లు, మహేష్, నర్సింహా, పైడా ప్రసాద్, చిమట నాగేశ్వరావు, లోసెట్టి నాగార్జున, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు హైమావతి, జోగు రమాదేవి, ఆకునూరి సుప్రియ, కసనబోయిన గాయత్రి, యూత్ కాంగ్రెస్ నాయకులు గులాం మతిన్, తాటి పవన్, రామ్మూర్తి, వాంకుడోత్ శ్రీకాంత్, సాయిప్రకాష్, మహేష్, మద్దెల జయసూర్య తదితరులు పాల్గొన్నారు.

# దమ్మపేట హైస్కూల్లో విద్యార్థుల మాక్ పోల్ ఎన్నికలు..





## ఎస్‌పిఎల్, వైస్ ఎస్‌పిఎల్‌గా సిద్ధార్థ, జాన్ సూరజ్,..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ )** – మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థుల మాక్ పోల్ ఎన్నికలు మండల అధికారుల పర్యవేక్షణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నోటిఫికేషన్ నామినేషన్ వేయడం ఉపసంహారించుకోవడం గల ప్రక్రియలు నిర్వహించడం జరిగింది. క్రమంలోనే ఎస్‌పిఎల్, వైఎస్‌పిఎల్ గా ఎన్నికైన అభ్యర్థులు విద్యార్థుల శ్రేయస్సు కోసం చేపట్టే పలు కార్యక్రమాలు గురించి చర్చ వేదిక నిర్వహించారు. అనంతరం ఎన్నికల నిర్వహించి జరుగుతున్న పోలింగ్ శాతాన్ని మండల అధికారులు గమనిస్తూ ఎన్నికలు జరుగుతున్న తీరు పై పర్యవేక్షణ నిర్వహించారు. జరిగిన మాక్ పోల్ ఎన్నికలలో ఎస్‌పిఎల్ గా, కే సిద్ధార్థ, వైస్ ఎస్‌పిఎల్ గా ఎస్‌కే జాన్ సూరజ్, బాలికల ప్రతినిధిగా మణిదీపిక ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ వాసం రాణి శ్రీనివాస్, స్థానిక తహసిల్దార్ భగవాన్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి రవీంద్రారెడ్డి, అశ్వరావుపేట సీఐ నాగరాజు రెడ్డి, స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి, ఉపాధ్యాయులు కొండలరావు,మారేశ్వరరావు, సిహెచ్ విజయ్ కుమార్, పాల్గొన్నారు.అనంతరం ఎన్నికలలో విజయం సాధించిన విద్యార్థిని, విద్యార్థులకు అభినందనలు తెలిపారు.

# వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలి

## అదనపు కలెక్టర్ విద్యా చందన





**లక్ష్మీదేవిపల్లి,సూర్య (మేజర్ న్యూస్)** – వన మహోత్సవ లక్ష్యాలను సాధించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండలంలో శుక్రవారం వన మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మండలంలోని పలు గ్రామాలను సందర్శించి వన మహోత్సవ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్నారు.ఈ పర్యటనలో భాగంగా మైలవరం గ్రామంలో మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణ మన అందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. అనంతరం అదే గ్రామంలో రైతు లక్ష్మీనరసు పొలంలో మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ మునగ మొక్కను నాటి ప్రారంభం చేశారు.మైలారం గ్రామంలోని జెడ్‌పిఎస్‌ఎస్ పాఠశాలలో విద్యార్థులతో కలిసి మునగ, వెలగా,ఉసిరి మొక్కలను నాటి విద్యార్థులలో పర్యావరణం, ఔషధ మొక్కల పై అవగాహన కల్పించాలన్నారు.చీపాఠశాల ఆవరణంలో నిర్మించిన కమ్యూనిటీ మ్యాజిక్ సోక్ పిట్‌ను పరిశీలించి,శుభ్రత పట్లఅవగాహన కల్పించే విధంగాదీనిని వినియోగించుకో వాలన్నారు. అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్నారులకు అందుతున్న పోషకాహారం, వృద్ధి వివరాలను అడిగి తెలుసుకున్నారు. మైలవరం గ్రామపంచాయతీ పరిధిలోని నర్సరీను, గట్టుమల్ల నర్సరీలను సందర్శించిన ఆమె మొక్కల లభ్యతను పరిశీలించారు. ఆయా నర్సరీల్లో వివిధ రకాల మొక్కల నిల్వలు, పంపిణీ విధానాలు, మొక్కల ఆరోగ్యం తదితర అంశాలను సమీక్షించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఎంపీ ఓ, పంచాయతీ కార్యదర్శులు, ప్లాంటేషన్ మేనేజర్ రాజు,ఏపీవో,ఈసీ,టిఏ,ఎఫ్ఏ , గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఈనెల 18న జరిగే ధర్నాను జయ ప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** ఈనెల 18న కలెక్టరేట్ ముందు జరిగే ఆదివాసి హక్కుల ధర్నాను జయప్రదం చేయాలని ఆదివాసి హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు దుర్గారావు వీరభద్రం, రాష్ట్ర నాయకులు రమణాల లక్ష్మయ్య లు పిలుపునిచ్చారు. శుక్రవారం టేకులపల్లి మండల కేంద్రంలోని సమ్మక్క, సారలమ్మ గద్దెల వద్ద జరిగిన సమావేశంలో వారు మాట్లాడారు. జిల్లాలో ఏజెన్సీ ప్రాంత చట్టాలు, 1/70, పేసా, అటవీ హక్కుల చట్టాలకు విరుద్ధంగా, ప్రభుత్వ అధికారులు ప్రతి మండలంలో, గిరిజనేతరులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయటం జరిగిందని, ఇందిరమ్మ ఇండ్లను వెంటనే నిలుపుదల చేయాలనే, డిమాండ్ తో ఈనెల న జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరుగతుందన్నారు. ఈ ధర్నా కు జిల్లాలోని ప్రతి మండలం నుంచి, తుడుం దెబ్బ కార్యకర్తలు, ఆదివాసులు, మహిళలు, విద్యార్థులు, అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు వట్టం కన్నయ్య , రాష్ట్ర కార్యదర్శి పూనెం శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు ఈసం కృష్ణ ,జిల్లా ప్రచార కార్యదర్శి వరుస పుల్లయ్య ,మండల అధ్యక్షులు తాటి రవికుమార్, నాయకులు శెట్టిపల్లి శివ, జోగ దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహ ఆవిష్కరణ..







### విద్యార్థులకు నోట్ బుక్స్, పెన్నులు పంపిణీ..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** దమ్మపేట వాసవి క్లబ్ గ్రేటర్ వారి ఆధ్వర్యంలో మండలంలో శుక్రవారం పలు సేవా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ డిస్ట్రిక్ట్ వి 106 ఏ గవర్నర్ గోల్డెన్ స్టార్ కేసీజిఎఫ్ కొత్త వెంకటేశ్వరరావు పర్యటనలో భాగంగా మండల పరిధిలోని మల్లారం ప్రైమరీ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులకు నోట్ బుక్స్, పాఠశాలకు ఫ్యాన్లను వితరణ చేశారు. మండల కేంద్రంలోని జ్యుడీషియల్ కోర్టులో త్రాగునీటి సౌకర్యం కోసం ఆర్వో వాటర్ ప్యూరిఫైయర్‌ను కోర్టు జడ్జి భవానికి అందజేశారు. ఈ క్రమంలోనే మండల పరిధిలోని గుత్తవారిగూడెం గ్రామంలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో వాసవి క్లబ్ ఆధ్వర్యంలో సరస్వతి దేవి విగ్రహాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలో చదువుతున్న పిల్లలకు నోట్ పుస్తకాలు పెన్నులను అందజేశారు. అనంతరం నూతన గవర్నర్ కొత్త వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహావిష్కరించడం విద్యార్థిని విద్యార్థులకు వాసవి సేవలందించడం సంతోషంగా ఉందన్నారు. రాబోవు రోజులలో వాసవి క్లబ్ సేవలు మరింత ముందు అడుగులో ఉంటాయని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ కోఆర్డినేటర్ దారా మల్లికార్జునరావు, లయన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు, ఆర్యవైశ్య జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దారా యుగంధర్, గ్రామ పెద్దలు గుత్తా రాజా,మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు పసుమర్తి రామభద్రం, వాసవి క్లబ్ అధ్యక్షులు మండవల్లి సురేష్, జిల్లా క్యాబినెట్ సెక్రటరీ గోళ్ళ రాధా కృష్ణమూర్తి, క్యాబినెట్ ట్రెజరర్ గుంటపల్లి దివాకర్ గుప్తా, మల్కారం మాజీ సర్పంచ్ కొనసోత్ రూప్ సింగ్, వాసవి క్లబ్ సెక్రటరీ ప్రదీప్, ట్రెజరర్ వినోద్,సాయి, సురేష్,తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కాంట్రాక్టు కార్మికులకు సమ్మె రాజును నో వర్క్ నో పే గాపరిగణించాలి

### ఏఐటీయూసీబ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్



**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** ఏఐటియూసి ముఖ్య కార్యకర్తల సమావేశం శుక్రవారం స్థానిక విఠల్ రావు భవన్ లో జరిగింది. ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యునియన్ బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ పాల్గొని మాట్లాడుతూ సింగరేణిలో ఈనెల 9న జరిగిన దేశవ్యాపిత సమ్మెలో భాగంగా ఇల్లందు ఏరియా సింగరేణి సంస్థలో వివిధ విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు ఔట్సోర్సింగ్ కార్మికులు, కన్విన్స్ డ్రైవర్స్ ఇతర విభాగాల్లో పని చేసే కార్మికులు ఈ సమ్మెలో పాల్గొన్నారు. పారిశ్రామిక వివాదాల చట్టం 1947 ప్రకారం 7.3, సెక్షన్ కింద సార్వత్రిక సమ్మె నోటీసు ముందుగా ఇవ్వడం జరిగిందని సమ్మెకు సంబంధించి ప్రభుత్వం నుండి ఎలాంటి స్పందన లేక చర్చలు జరగని కారణంగా సమ్మె అనివార్యమైనదని వారు అన్నారు. సింగరేణిలో అనేక దఫాలుగా ఆర్థికపరమైన ఉద్యోగ భద్రత కోసం పలు రకాల హక్కుల కోసం సమ్మె లు జరిగిన కాలంలో యజమాన్యం యూనియన్ల అభ్యర్థన మేరకు సమ్మె కాలాన్ని నో వర్క్ నో పే క్రింద ఉత్తర్వులు జారీ చేసిన సందర్భాలు ఉన్నవని వారు గుర్తు చేశారు. కావున 9 న జరిగిన దేశవాహిత సార్వత్రిక సమ్మె లో పాల్గొన్న కార్మికులందరికీ నో వర్క్ నో పే పరిగణించ గలరని వారు యాజమాన్యంను డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్ ,బంధం నాగయ్య, జంగంపల్లి మోజేష్ బజార్ ఆంజనేయులు గౌడ్, వడ్లకొండ పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# మండల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించిన జడ్పీ డిప్యూటీ సీఈవో

### వన మహోత్సవం,ప్లాంటేషన్ పనులపై ఆరా తీసిన చంద్రశేఖర రావు

### ఇంకుడు గుంటలను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు ఆదేశం



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శుక్రవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ కె చంద్రశేఖర రావు మండల అభివృద్ధి అధికారులతో శుక్రవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. మండలంలో జరుగుతున్న వనమహోత్సవంలో భాగంగా మునగ, పామాయిల్, యూకలిప్టస్ ప్లాంటేషన్ తో పాటు హరితవనాలు,కెనాల్ బండ్ ప్లాంటేషన్ ల పనులపై ఆరా తీసి త్వరితగతిన పూర్తిచేయాలని ఆదేశించారు. సమావేశంలో పడమటి నర్సాపురం పాఠశాలలో నిర్మించాల్సిన కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించాలని తెలిపారు. మండల పరిధిలోని వివిధ గ్రామాల్లో లబ్ధిదారులకు మంజూరైన 224 మరుగుదొడ్ల నిర్మాణ పనులను లబ్ధిదారులతో మాట్లాడి త్వరితగతిన ప్రారంభించాలని ఆదేశించారు. ప్రభుత్వ కార్యాలయాల్లో కమ్యూనిటీ సోప్ పిట్ లు గుర్తించి త్వరగా నిర్మాణం పూర్తి చేయాలని చెప్పారు. ప్రతి గ్రామపంచాయతీలో డ్రైనేజ్ ముగింపు వద్ద పెద్ద సోప్ పిట్లు నిర్మాణం పంచాయితీ రాజ్ శాఖ అధికారులతో మాట్లాడి వెంటనే ప్రారంభించాలని చంద్ర శేఖర రావు చెప్పారు. ఈ సమావేశంలో ఎంపీడీఓ కరుణాకర్ రెడ్డి, సూపర్నెండెంట్ రవి, ఎంపీఓ తులసిరామ్, ఈజీఎస్ ఏపిఓ రవికుమార్,ఈజిఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

# మాక్ ఎలక్షన్స్‌ను ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాల




**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** శ్రీచైతన్య స్కూల్, మామిల్లగూడెం శాఖలో మాక్ ఎలక్షన్స్‌ను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఆచరణలోకి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఓటర్లుగా, అభ్యర్థులుగా, పోలింగ్ అధికారులుగా పాలు పంచుకొని ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవించారు. అభ్యర్థులు ప్రచారం చేస్తూ తమ లక్ష్యాలు, అభిప్రాయాలను తెలియజేసారు. చివరికి ఓటింగ్ ప్రక్రియ అనంతరం విజేతను ప్రకటించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ, "ఇలాంటి కార్యక్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత, ప్రజాస్వామ్య విలువలపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, ఏజిమ్ చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ నీరజ, డీన్ ఉమ, పిఈటీ కృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు సజీవంగా పాల్గొన్నారు.

# అంగన్వాడి సెంటర్‌లో మొక్కలు నాటిన సిడిపిఓ



**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో గొందిగూడెం గ్రామంలోని అంగన్వాడి సెంటర్‌ను శుక్రవారం సిడిపిఓ రేవతి సందర్శించారు. వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా అంగన్వాడి సెంటర్ లో మునగ మొక్క నాటి వర్షాకాలంలో బాలింతలు తీసుకోవాల్సిన తగు జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ సావిత్రి, పంచాయత్ సెక్రటరీ మధు, అంగన్వాడీ టీచర్స్ హేమలత, కళ్యాణి, శారద, తదితరులు పాల్గొన్నారు.

# మానవాళి మనుగడకు మొక్కలే జీవనాధారం

### ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** టేకులపల్లి మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో ఇల్లందు డివిజన్ ఆత్మ కమిటీ చైర్మన్ బోడ మంగీలాల్ నాయక్, ఎంపిడిఓ.బి. మల్లీశ్వరి , ఎంపిఓ .గణేష్ గాంధీ శుక్రవారం మొక్కలు నాటారు. అనంతరము వారు మాట్లాడుతూ ప్రభుత్వ కార్యాలయాలతో పాటు, మండల పరిధిలోని ప్రతి గ్రామంలో ఇంటికి ఒక మొక్క నాటుకోవాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ శ్రీనివాస్, కార్యదర్శి ప్రశాంత్, ఫీల్డ్ అసిస్టెంట్ సరిత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# చింతలచెరువు శివాలయంలో కోటి కుంకుమార్చన మహా యజ్ఞం



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-** పాల్వంచ పట్టణంలో మొట్టమొదటిసారిగా శ్రీ భువనేశ్వరి సరిత ఆత్మ లింగేశ్వర స్వామి వారి దేవాలయం చింతలచెరువు శివాలయములో కోటి కుంకుమార్చన మహా యజ్ఞం మొదటి రోజు శుక్రవారం ఉదయం 9 గంటలకి గణపతి పూజ తో ప్రారంభమై ఈనెల 22న దుర్గ లలితా హోమంతో పూర్తవుతుందని ఆత్మలింగేశ్వర సేవా సమితి పేర్కొన్నది. ప్రతి రోజు ఉదయం10 గంటల నుండి 12 గంటల వరకు సహస్రనామార్చనతోపాటు సామూహిక లలిత పారాయణం నిర్వహించబడును. మరలా సాయంకాలం 6 గంటల నుండి 8 గంటల వరకు సామూహిక లలితా పారాయణం నిర్వహించబడును. తదుపరి మంగళ నీరాజనం ప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించబడును. కావున ఈ కార్యక్రమానికి ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల వ్యాప్తంగా సుహాసినిలు, విద్యార్థిని విద్యార్థులు, అధిక సంఖ్యలో విచ్చేసి అమ్మవారి కృపకు పాత్రులు కావాల్సిందిగా కోరారు.

# స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో ఉత్సాహంగా వన మహోత్సవం

**-మొక్కలు నాటిన చిట్టి చేతులు.**
**-ఆకట్టుకున్న వన మహోత్సవ అవగాహన ర్యాలీ.**

ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

పర్యావరణాన్ని పరిరక్షించాలని కాలుష్య రహిత సమాజాన్ని నిర్మించాలని సందేశం ఇస్తూ స్థానిక స్మార్ట్ కిడ్జ చిన్నారులు శుక్రవారం వన మహోత్సవాన్ని బాధ్యతాయుతంగా, ఉత్సాహంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో , పాఠశాల మైదానంలో ప్రధాన రహదారులకు ఇరువైపులా పాఠశాల విద్యార్థులు తమ చిట్టి చేతులతో పలు రకాల మొక్కలను నాటారు.తాము వివిధ రకాలుగా సేకరించిన మొక్కలను ప్రత్యేకంగా గుంతలు తీసి ఆ గుంతల్లో పూల మొక్కలు, పండ్ల మొక్కలు, ఆయుర్వేదం మొక్కలు, భవిష్యత్తులో నీడనిచ్చే మొక్కలను ఆనందోత్సవాలతో నాటారు.తొలుత పలు డివిజన్లో ,నగర పుర వీధులలో పాఠశాల చిన్నారులు వన మహోత్సవ అవగాహన ర్యాలీ ఉల్లాసంగా నిర్వహించారు. చేతిలో పలు రకాల సందేశాలను ఇచ్చే ప్ల కార్డులను చేతపూని పురవీధులలో అవగాహన ర్యాలీ నిర్వహించి ప్రజలను చైతన్య పరిచారు. వన సంరక్షణ మన సంరక్షణ , నేచర్ కన్స్ట్రక్టీ టీచెస్ యూటు గ్రో, వృక్షో రక్షతి రక్షితః, చెట్లను మనం రక్షిస్తే అవి మనల్ని రక్షిస్తాయి, పచ్చని చెట్లు ప్రగతికి మెట్లు, వనాలు ఉంటేనే జనాలకు భవిష్యత్తు తదితర నినాదాలు ఉన్న ప్ల కార్డులతో ర్యాలీ అందరినీ ఆకట్టుకున్నది. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణ చైతన్య మాట్లాడుతూ భూమి మీద బ్రతికే మానవులతోపాటు అన్ని జీవులు ప్రాణవాయువుతోనే జీవనం కొనసాగిస్తున్నాయని, ఆ ప్రాణవాయువును మనకు చెట్ల ద్వారానే వస్తున్నదని అందుకే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి చెట్లు అయ్యేంతవరకు సంరక్షిం చాలని తెలియజేశారు. పాఠశాల విద్యార్థులు తమ పుట్టినరోజున తప్పనిసరిగా ఒక మొక్కను నాటి సంరక్షించాలని పిలుపునిచ్చారు. తల్లిదండ్రులు సమాజంలోని ప్రతి ఒక్కరూ వన మహోత్సవాన్ని నిర వ్వహించి మొక్కలు నాటాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరె క్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.











# త్రివేణిలో వరల్డ్ పాపులేషన్ డే అవగాహన కార్యక్రమం




ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

ప్రపంచ జనాభా దినోత్సవంను ఈరోజు త్రివేణి స్కూల్లో విద్యార్థిని విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. జనాభా పెరగటం పట్ల ప్రజలు ఎదుర్కొంటున్న మరియు ఎదుర్కోబోతున్న సమస్యలను మరియు వాటి పరిష్కారాల గురించి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించిత్రివేణి డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి గారు మాట్లాడుతూప్రపంచ జనాభా దినోత్సవం ద్వారా, ఐక్యరాజ్యసమితి జనాభా సంబంధిత సవాళ్లను పరిష్కరించడం, స్థిరమైన అభివృద్ధిని ప్రోత్సహించడం యొక్క ప్రపంచ ప్రాముఖ్యతను హైలైట్ చేయాలని కోరుకుంటుంది. కాలక్రమేణా, ప్రపంచ జనాభా దినోత్సవం దృష్టి జనాభా వృద్ధి నుండి మాతృ ఆరోగ్యం, పిల్లల సంక్షేమం, కుటుంబ నియంత్రణ వంటి విస్తృత సమస్యల వైపు మళ్లింది. మానవ హక్కులు, ముఖ్యంగా పునరుత్పత్తి హక్కులు, ఎంపికల గురించి మాట్లాడటానికి ప్రపంచ జనాభా దినోత్సవం ఒక వేదికగా మారింది అని తెలియజేశారు. ప్రపంచవ్యాప్తంగా జనాభాకు సంబంధించిన అంశాలపై అవగాహన పెంచడానికి ప్రతి సంవత్సరం జూలై 11న ప్రపంచ జనాభా దినోత్సవంను జరుపుకుంటారు. ప్రపంచ జనాభా 1987 జూలై 11న 5 బిలియన్లకు చేరుకున్న రోజును 'ఫైవ్ బిలియన్ డే'గా గుర్తించారు. ఈ సంఘటన నుంచి స్ఫూర్తి పొంది, ప్రపంచ బ్యాంక్‌లో సీనియర్ డెమోగ్రాఫర్ అయిన డాక్టర్ కె.సి. జకారియా ఈ సందర్భాన్ని ప్రపంచ జనాభా దినోత్సవంగా గుర్తించాలని ప్రతిపాదించారు అని ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ తెలియజేశారు. ఈ సందర్భంగా స్కూల్ లోని విద్యార్థులకు వ్యాసరచన, వకృత్వ మరియు డ్రాయింగ్ కాంపిటీషన్లను నిర్వహించారు పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో త్రివేణి కృష్ణవేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ,ముస్తఫా మరియు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిరుపేద విద్యార్థినికి ఆర్థిక చేయూత


-సేవా కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఎప్పుడు ముందే ఉంటది లయన్స్ క్లబ్ అధ్యక్షులు ప్రముఖ న్యూరో సర్జన్ కసుకుర్తి జగదీష్
-లైన్స్ క్లబ్ సేవలను మరింత విస్తృతం చేస్తాం ప్రముఖ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు గౌడ్, -రూ.15 వేల ఆర్థిక సహాయం చేసిన ఖమ్మం జిల్లా యూనిట్,- లయన్స్ క్లబ్ కు కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన విద్యార్థిని నివేదిత





ఖమ్మం సూర్య వైద్య విభాగం న్యూస్

ఖమ్మం జిల్లా వైరా మండలం పుణ్యపురం గ్రామానికి చెందిన చెరుకూరి లలిత సాంబమూర్తి దంపతుల కూతురు చెరుకూరి నివేదిత ఇంజనీరింగ్ విద్య ఖర్చుల నిమిత్తం ఖమ్మం లయన్స్ క్లబ్ ఆపన్న హస్తం అందించింది. ప్రముఖ న్యూరో సర్జన్ డాక్టర్ కే జగదీష్ బాబు లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా ఇటీవల నూతనంగా ఏర్పడిన కమిటీ తన ప్రస్థానంలో మొట్టమొదటి కార్యక్రమంగా నిరుపేద విద్యార్థికి ఆర్థిక సహాయం అందించింది. ఈ మేరకు శుక్రవారం ఖమ్మంలో ఏర్పాటు చేసిన ఒక కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఖమ్మం కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో నగదును సదరు విద్యార్థినికి అందించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ కే జగదీష్ బాబు, ఎం దుర్గా నాగేశ్వరరావు, జోనల్ చైర్మన్ డాక్టర్ బొల్లికొండ శ్రీనివాసరావు, ట్రెజరర్ కృష్ణమూర్తి తదితరులు మాట్లాడుతూ... లయన్స్ క్లబ్ నిరుపేదలకు, ఆపదలో ఉన్నవారికి అండగా ఉంటుందని వారు తెలిపారు. ఎవరు ఏ కష్టంలో ఉన్నా తన వంతుగా లయన్స్ క్లబ్ చేయూత అందించి ఆయా కుటుంబాలకు అండగా నిలుస్తుందని వారు తెలిపారు. ఈ సందర్భంగా తనకు ఆర్థిక సహాయం చేసి తన ఇంజనీరింగ్ విద్య అభివృద్ధికి సహకారం అందించిన లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులకు చెరుకూరి నివేదిత తన కృతజ్ఞతలు తెలిపారు. తన ఫీజులు చెల్లించలేని పరిస్థితిలో తల్లిదండ్రులు ఇబ్బందులు పడుతున్న వేళ లయన్స్ క్లబ్ అండగా నిలిచిందని నివేదిత కృతజ్ఞతాపూర్వకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ లయన్ కె.విశ్వేశ్వర రావు, వేముల హనుమంతరావు కొల్లూరి కృష్ణమూర్తి, డి పూర్ణచంద్రరావు, కె వెంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మాక్ ఎలక్షన్స్‌ను ఘనంగా నిర్వహించిన శ్రీ చైతన్య పాఠశాల మామిల్లగూడెం



ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్

శ్రీ చైతన్య స్కూల్, మామిల్లగూడెం శాఖలో మాక్ ఎలక్షన్స్‌ను ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల్లో ప్రజాస్వామ్య వ్యవస్థ పట్ల అవగాహన పెంచడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ఆచరణలోకి తీసుకొచ్చారు.ఈ సందర్భంగా విద్యార్థులు ఓటర్లుగా, అభ్యర్థులుగా, పోలింగ్ అధికారు లుగా పాలు పంచుకొని ఎన్నికల ప్రక్రియను ప్రత్యక్షంగా అనుభవిం చారు. అభ్యర్థులు ప్రచారం చేస్తూ తమ లక్ష్యాలు, అభిప్రాయాలను తెలి యజేసారు. చివరికి ఓటింగ్ ప్రక్రియ అనంతరం విజేతను ప్రకటిం చారు.ఈ సందర్భంగా డైరెక్టర్ శ్రీ విద్య మాట్లాడుతూ, "ఇలాంటి కార్య క్రమాల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, సామాజిక బాధ్యత మరియు ప్రజాస్వామ్య విలువలపై స్పష్టమైన అవగాహన ఏర్పడుతుంది," అని తెలిపారు.ఈ కార్యక్రమంలో చైర్మన్ మల్లంపాటి శ్రీధర్, డైరెక్టర్ శ్రీ విద్య, ఏజిఎమ్ చేతన్, కోఆర్డినేటర్ కృష్ణారావు, ప్రిన్సిపల్ నీరజ, డీన్ ఉమ, పిఈటీ కృష్ణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు సజీవంగా పాల్గొన్నారు.

# సాయి బాబా వారికి 108 కళాశాలతో అభిషేకం

## –మహా పూర్ణాహుతి మాల దీక్షా విసర్జన

**వైరా సూర్య మేజర్ న్యూస్ః–**



వైరా శ్రీ షిరిడి సాయి మందిరం సాయి నగర్ నందు శుక్రవారం ఆషాడ బహుళ పాడ్యమి రోజున బాబా వారికి 108 కలిశాలతో నది జలాలతో ఓష దిన్నపన విగ్రహా నయనము అభిషేకం నిర్వహించారు అనంతరం మహా పూర్ణహుతి నిర్వహించారు 11 రోజుల నుండి శ్రీ షిరిడి సాయి మాలధారణ దీక్షలు నిర్వహించిన సాయి భక్తు లచే తాటి కొండాల ఆదిత్య అనంతరామ శర్మ మాల దీక్షా విసర్జన విరమింప చేసి పండితుల ఆశీర్వచనం అందించారు మహాపూర్ణ హుతి కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్ సునీత దంపతులు మిట్టపల్లి శ్రీమన్నారాయణ పద్మావతి దంపతులు మిట్టపల్లి నరసింహారావు సుధారాణి మరియు మాల ధారణ భక్తులచే నిర్వహించారు అనంతరం ఆశీర్వచనం తీర్థ ప్రసాదములు అందించారు 12 రోజులు సాయి మందిరంలో గురు పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించిన శ్రీ తాటికొం డాల అనంత రామశర్మకు ఆలయ కమిటీ సభ్యులు పట్టు వస్త్రాలతో అందించి సత్కరించారు భిక్షాటన కార్యక్రమంలో అందరి స్వాములు కంటే అధిక విరాళం అందించిన రాయల అన్నపూర్ణ కు కమిటీ వారు చిరు సత్కారం చేశారు ఈ కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయి



మందిర కమిటీ కోశాధికారి లగడపాటి బోస్ దంపతులు సభ్యులు మాదినేని దుర్గాప్రసాద్ తల్లపరెడ్డి గోపాలకృష్ణారెడ్డి మిద్దె సుబ్బారావు నల్లమోతు వెంకటేశ్వరరావు రంగా సింహాద్రి ఝాన్సీ దంపతులు మిట్టపల్లి నరసింహారావు సుధారాణి దంపతులు గుంటి పద్మ రాయల అన్నపూర్ణ మిట్టపల్లి రాజ్యలక్ష్మి మిట్టపల్లి మహాలక్ష్మి వజ్జినేపల్లి సునీత రాయలరోజా తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఫేర్వెల్ డే వేడుకలు

## – సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో యంబీఏ విభాగం విద్యార్థుల ఆధ్వర్యంలో

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



మండల పరిధిలోని గంగారం లోని సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల యంబీఏ విభాగం విద్యార్థినీ,విద్యార్థులు ఫేర్వెల్ డే వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలు రెండో సంవత్సరం విద్యార్థినీ, విద్యార్థులకు మొదటి సంవత్సరం విద్యార్థినీ,విద్యార్థులు వీడ్కోలు పలుకు తూ జరుపుకునే వేడుకలు శుక్రవారం నాడు కళాశాల ఆడిటోరియం భవ నంలో ఘనంగా జరుపుకున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి .శేషారత్నకుమారి మాట్లాడుతూ విద్యార్థినీ, విద్యార్థులు ఒకరికొకరు స్నేహభావం కలిగి ఉండాలి. ఈస్నేహంతో చదువులో ఒకరికొకరు సహకరించుకుంటూ రెండు సంవత్సరాలు కష్టంఎ డి ఇష్టంగా చదివిన ప్రతి విద్యార్థినీ,విద్యార్థికి ఉన్నతమైన విలువలతో కూడిన భవిష్యత్తు మీ సొంతం అవుతుందని అన్నారు. కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాల వారి మాతృసంస్థ అయినటువంటి ప్రముఖ హెటిరో ఫార్మాస్యూటికల్ కంపెనీ హైదరాబాద్ లో తమ కళాశాలలో



యంబీఏ పూర్తి చేసిన విద్యార్థినీ,విద్యార్థులకు ప్రతి సంవత్సరం ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. కళాశాల యంబీఏ విభాగాధిపతి డాక్టర్:డియన్ వి కృష్ణారెడ్డి గారు మాట్లాడుతూ నేడు యంబీఏ విద్యార్థినీ ,విద్యార్థులు అన్ని రంగాల్లో అనేకమైన ఉన్నత అవకాశాలను తమ సొంతం చేసుకుంటున్నారని చెప్పారు. ఫేర్వెల్ డే వేడుకలు విద్యార్థినీ,విద్యార్థులకు మరియు కళాశాలకు ఒక మంచి సంప్రదాయంగా ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా జరిగిన వేడుకల్లో కళాశాల సెక్రటరీ అండ్ కస్పాండెంట్ దాసరి.ప్రభాకర్ రెడ్డి , కళాశాల ప్రిన్సిపాల్ వూటుకూరి.శేషారత్నకుమారి , కళాశాల యంబీఏ విభాగాధిపతి డియన్ వి కృష్ణారెడ్డి , యంబీఏ ఫ్యాకల్టీ మెంబర్స్ విద్యార్థినీ, విద్యార్థులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు విద్యాసామాగ్రి పంపిణీ

**వైరా టౌన్ సూర్య న్యూస్ (జులై 11):–**



మండల పరిధి లోని పాలడుగు,గొల్లెనపాడు గ్రామాల్లో గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థ ఖమ్మం వారిచే ఆ సంస్థ చైల్డ్ కేర్ సెంటర్లకు చెందిన సుమారు 147 మంది పేద విద్యార్థిని విద్యార్థులకు శుక్రవారం ఎస్సై పి. రామారావు,జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపా ధ్యాయులు వై ఇమ్మానియేల్ చేతుల మీదుగా స్కూల్ బ్యాగ్స్,నోట్ పుస్తకాలు,పలకలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద విద్యార్థిని విద్యార్థులకు విద్యా సామాగ్రి పంపిణీ చేయడం చాలా సంతోషకరమని ఇటువంటి సహాయాన్ని అందిస్తున్నటువంటి గ్రేస్ సర్వీస్ సొసైటీ స్వచ్ఛంద సేవా సంస్థకు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు. పిల్లలందరూ బాగా చదువుకొని ఉన్నతమైన స్థానానికి ఎదగాలని విద్యార్థినీ విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డే కేర్ సెంటర్ ఇన్చార్జి మోదుగు వినోద్ కుమార్,రోజమ్మ,సంస్థ సిబ్బంది మురళీకృష్ణారెడ్డి,సతిష్, టీచర్లు రాజేష్,మహబూబ్బి, మణి,పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను కలిసిన పలువురు అధికారులు



**సూర్యప్రతినిది ఖమ్మం**





ప్రాంతీయ ఇంటెలిజెన్స్ అధికారి (ఉమ్మడి ఖమ్మం జిల్లా) రామోజీ రమేష్, శుక్రవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఇంటెలిజెన్స్ డిఎస్పీ యు. వెంకన్న బాబు, డీఎస్పీ ఇంటిలిజెన్స్ భద్రాద్రి కొత్తగూడెం, సిహెచ్. శ్రీనివాసరావు, వై.వి. ప్రసాద్ జోనల్ ఇన్స్పెక్టర్స్ ఖమ్మం, హరి సింగ్ జడ్ఎస్ఐ భద్రాద్రి కొత్తగూడెం, ఎం. శ్రీనివాసరావు ఏఎస్ఐ, విజయ్, హెచ్ సి తదితరులు వున్నారు. ఖమ్మం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రి సూపరింటెండెంట్ గా బాధ్యతలు స్వీకరించిన డా. యం. సురేందర్, శుక్రవారం నాడు కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు.

# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు పంపిణీ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



వాసవి క్లబ్ శివాలయం స్ట్రీట్ ఆధ్వర్యంలో ఖాజీపుర హైస్కూల్లో చదువు తున్న 80 మంది పిల్లలకు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ బాధ్యులు కే. రమేష్ రీజనల్ చైర్మన్ ఎం. మోహన్ దాస్ జోన్ చైర్మన్ ఎస్ శ్రీహరి క్లబ్ అధ్యక్షులు కే. భద్రయ్య క్లబ్ కార్యదర్శి వల్లాల. యుగంధర్ క్లబ్ కోశాధికారి బి. పుల్లారావు టి. ధనంజయ్ స్కూల్ అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి శుక్రవారం ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించాలి

## – మున్సిపల్ కమిషనర్ సంపత్ కుమార్

**మధిర, సూర్య మేజర్ న్యూస్:**



జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి శుక్రవారం ఫ్రైడే – డ్రైడే కార్యక్ర మాన్ని నిర్వహించాలని మధిర మున్సిపల్ కమిష నర్ సంపత్ కుమార్ తెలియజేశారు. దీనిలో భాగముగా మధిర మున్సిపాలిటీలోని పలు వార్డులలో శుక్రవారం ఫ్రైడే– డ్రై డే కార్యక్రమము నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రాబోవు వర్ష కాలంలో డెంగ్యూ, మలేరియా మరియు టైఫాయిడ్ లాంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ఎప్పటికప్పుడు మన పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, వాడకంలో లేని కులర్లు, తొట్టిలు మరియు టైర్ల లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని సూచించారు, 12వ వార్డు లో తడి – పొడి చెత్తను వేరు చేయుట గురించి మహిళలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ ఉదయ్, శానిటరీ ఇన్స్పెక్టర్ శివ కృష్ణ , వార్డు ఆఫీసర్ లు, మెప్మా ఆర్పీ లు, మున్సిపల్ సిబ్బంది మరియు ఆశ వర్కర్ లు పాల్గొన్నారు.

# సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరం...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు**

**-వ్యవసాయంలో ఎరువులు, రసాయనాల వాడకం తగ్గించాలి**

**-సేంద్రియ మార్కెట్ ఏర్పాటుపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**-సేంద్రియ మార్కెట్ నందు ప్లాస్టిక్ వాడకం నిషేధం**

**-ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్యటించి సీసీ రోడ్లు, డ్రైన్స్ నిర్మాణ పనులకు శంకుస్థాపన, సేంద్రీయ మార్కెట్ ప్రారంభోత్సవం చేసిన మంత్రి తుమ్మల**










**ఖమ్మం, సూర్య బ్యూరో జూలై- 11:**
సేంద్రీయ ఉత్పత్తుల వాడకం ఆరోగ్యకరమని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి, శుక్రవారం నగర మేయర్ పునుకొల్లు నీరజ, అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ లతో కలిసి ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ పరిధి 55వ డివిజన్ బ్యాంక్ కాలనీలో ముందుగా పర్యటించి మున్సిపల్ సాధారణ నిధులు 39.25 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు, డ్రైన్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.అనంతరం 54వ డివిజన్ విడిఓస్ కాలనీలో ఏర్పాటు చేసిన సేంద్రీయ మార్కెట్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ రసాయనాలు, పురుగుల మందు వాడకుండా సహజ వనరులను ఉపయోగించి సాగు చేసిన ఆహారపు ధాన్యాలు, పప్పు దినుసులు, కల్తీలేని పండ్లు, కూరగాయలు వినియోగదారులకు తక్కువ ధరలకు ఒకేచోట అందుబాటులో ఉంచడం కోసం మన రాష్ట్రంలోనే మొదటిసారిగా ఖమ్మం జిల్లాలో సేంద్రియ మార్కెట్ ను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. పర్యావరణ సంరక్షణ లక్ష్యంగా ఏర్పాటు చేసిన సేంద్రియ రైతు మార్కెట్ నందు ప్లాస్టిక్ కవర్లు వాడకం నిషేధించామని, ఇక్కడ జూట్ కవర్లు, బట్ట సంచులు అమ్మడానికి మహిళా సమాఖ్య కొరకు ఒక స్టాల్ కేటాయించామని అన్నారు. రసాయనాలు, పురుగుల మందు వాడకపోవడం వల్ల సాగు ఖర్చు చాలా తగ్గుతుందని, వాతావరణం, భూగర్భ జలాల కాలుష్యం నుంచి కాపాడుతామని, అందరికీ ఆరోగ్యకరమైన పోషకాలు కలిగిన ఆహారం అందుతుందని అన్నారు. మన పూర్వీకులు సేంద్రియ సాగు ఉత్పత్తి పంటలు తినడం వల్ల చాలా కాలం పాటు ఆరోగ్యంగా ఉన్నారని మంత్రి అన్నారు. వ్యవసాయ దిగుబడి పెంచాలని రసాయనాలు, ఎరువుల వాడకం పెరగడం వల్ల ఉత్పత్తి చేసే పంటలలో నాణ్యత తగ్గి ప్రజల ఆరోగ్యం దెబ్బతింటుందని అన్నారు. భారతదేశంలోనే అత్యధికంగా ఎరువులు, రసాయనాలను తెలంగాణ వాడుతున్నట్లు కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసిందని, ఎరువుల వాడకం మనం చాలా తగ్గించాలని ఆ దిశగా కృషి చేయాలని అన్నారు. ప్రస్తుతం మార్కెట్ లో సేంద్రీయ ఆహార పదార్థాలకు డిమాండ్ గణనీయంగా పెరిగిందని అన్నారు. ఎరువులు, రసాయనాలు వాడకుండా వ్యవసాయం చేసి ఉత్పత్తి చేసిన పంటలను నేరుగా మార్కెట్లో వినియోగదారులకు అమ్ముకోవడం ద్వారా రైతులకు అధిక లాభం లభిస్తుందని అన్నారు. ఆయిల్ పామ్ పంట సాగు చేసే రైతులకు ఎకరానికి 51 వేల రూపాయల సబ్సిడీ అందిస్తామని అన్నారు. అంతర పంటల ద్వారా మొదటి మూడు సంవత్సరాలు ఆదాయం లభిస్తుందని, వాతావరణ మార్పులు, వరదల బాధ, కోతుల బాధ ఈ పంటకు ఉండదని అన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండే పంటలను మనం సాగు చేయాలని అన్నారు. సేంద్రియ సాగు చేసే రైతులకు అవసరమైన సంపూర్ణ సహకారం ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళా సంఘాలు ఉత్పత్తి చేసే ఆహార పదార్థాలు కూడా ఇక్కడ విక్రయం జరిగేలా చూడాలని అన్నారు. దేశం మొత్తం మన రాష్ట్రంలో పండించిన పంట ఎగుమతి జరిగేలా చూడాలని అన్నారు. రైతులు భూసార పరీక్షలు నిర్వహించుకుని, మట్టికి తగిన విధంగా సాగు చేయాలని, అనవసర మందులు రసాయనాలు వాడవద్దని మంత్రి సూచించారు. లిఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ మంత్రి చొరవ కారణంగా ఖమ్మం నగరంలో సేంద్రియ రైతు బజార్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మూసివేసిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రియ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. రైతులు నేరుగా సేంద్రియ మార్కెట్ నందు రసాయనాలు, పురుగుల మందులు వాడకుండా పండించిన పంటను అమ్ముకునేందుకు వీలుగా ఏర్పాట్లు చేశామని అన్నారుస్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ మాట్లాడుతూ కార్పొరేషన్ లో గత సంవత్సరం కాలంగా మూతబడిన నాన్ వెజ్ మార్కెట్ నందు సేంద్రీయ మార్కెట్ ఏర్పాటు చేశామని అన్నారు. సేంద్రియ పద్ధతులలో సాగుచేసే రైతులను ప్రోత్సహించేందుకు ఈ మార్కెట్ ఉపయోగ పడుతుందని అన్నారు. కార్పొరేటర్లు కార్పొరేషన్ పారిశుధ్య కార్మికుల ద్వారా సేంద్రీయ మార్కెట్ ఏర్పాటుపై ప్రజలకు తెలిసేలా విస్తృతంగా అవగాహన కల్పించాలని అన్నారు.

సేంద్రియ మార్కెట్ లో నాణ్యమైన ఆహార పదార్థాలు దొరుకుతాయనే విశ్వాసం ప్రజలలో కల్పించాలని అన్నారు. సేంద్రియ పద్ధతుల్లో సాగు చేసే రైతులు నేరుగా ఇక్కడ వచ్చి పంటలను అమ్ముకోవచ్చని, ఈ మార్కెట్ వల్ల వినియోగదారులకు సరసమైన ధరలకు పదార్థాలు దొరకడంతో పాటు రైతులకు కూడా మంచి లాభం వస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంత రావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, జిల్లా ఉద్యానవన శాఖ అధికారి ఎం.వి. మధుసూదన్, జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి ఎం.ఏ. అలీం, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, ఖమ్మం అర్బన్ తహసిల్దార్ సైదులు, అగ్రి హార్టికల్చర్ సొసైటీ సలహాదారు నల్లమల వెంకటేశ్వర రావు, కార్పొరేటర్లు, ముత్తగూడెం సేంద్రీయ రైతు రామీరెడ్డి, కోయచలక సేంద్రీయ రైతు రామారావు, ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.







## ఆయకట్టుకి నీరు విడుదల

**-విడుదల చేసిన ఎమ్మెల్యే రాగమయి దయానంద్.**





**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్.....**
లంకాసాగర్ ప్రాజెక్ట్ ద్వారా ఆయకట్టుకు నీటిని సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి గారు, డాక్టర్ మట్టా దయానంద్ శుక్రవారం విడుదల చేశారు. పెనుబల్లి మండలం లంకాసాగర్ లంకాసాగర్ ప్రాజెక్ట్ కుడి, ఎడమ కాలువ ద్వారా ఆయకట్టుకు నీరు విడుదల చేసారు. ఆయకట్టుకు నీటిని విడుదల చెయ్యటం పట్ల రైతు సోదరులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లోఇరిగేషన్ అధికారులు ఈ ఈ, డిఈ జెఈ , ఏఈ, సోమరాజు సీతారామారావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, ఖమ్మం అధికార ప్రతినిధి పొట్లపల్లి వెంకటేశ్వరరావు, సీనియర్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు,కిసరి శ్రీనివాస్ రెడ్డి, అలుగోజు చిన్న స్వామి, గూడూరుమాధవ రెడ్డి, మల్లెల రాజా, పోతురాజు కిషోర్, మాలోతు సురేష్ నాయక్, లంకాసాగర్ కాంగ్రెస్ నాయకులు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, రైతులు పాల్గొన్నారు.

## పెనుబల్లి సిహెచ్సికి ప్రశంస అవార్డు




**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**
ప్రతిష్టాత్మక కాయకల్ప పోటీలకు అనుగుణంగా కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెనుబల్లి ఆసుపత్రికి ప్రశంస అవార్డును ప్రకటించారు. 2025 మే లో ఆసుపత్రిలో వివిధ భాగాలు దవాఖానాలో రోగులకు మెరుగైన వసతులు కల్పించారు. పరిశుభ్రతపై ప్రధానంగా దృష్టి కేంద్రీకరించడంలో నిర్వహించిన సర్వేలో రాష్ట్రస్థాయిలో కమ్యూనిటీ హెల్త్ సెంటర్ పెనుబల్లి ఆసుపత్రికి ప్రశంస అవార్డును పొందింది. ఇందుకుగాను హాస్పిటల్ మెడికల్ ఆఫీసర్ ఎన్ కిరణ్ కుమార్, ఆర్ఎంఓ వీఆర్వి స్రవంతి, డాక్టర్స్, నర్సింగ్ సూపర్నెంట్ వై రాజరాజేశ్వరి ఇతర సిబ్బందిని డి సి హెచ్ ఎస్ డాక్టర్ రాజశేఖర్, సత్తుపల్లి శాసనసభ సభ్యులు శ్రీమతి మట్టా రాగమయి దయానంద్ ఆసుపత్రి సిబ్బందిని అభినందించారు.

## మతిస్థిమితం లేని ఇద్దరిని అన్నం ఫౌండేషన్కు తరలించిన వైరా ఏసిపి రెహమాన్...!

**వైరా టౌన్ (సూర్య న్యూస్):-**
వైరా పట్టణ పరిధిలో మతిస్థిమితం కోల్పోయి రోడ్డుపై భిక్షాటన చేస్తూ తిరుగుతున్న మహిళ ను ఒక వ్యక్తిని వైరా ఏసిపి రెహమాన్, ఎస్సై రామారావు చేరదీసి, సపర్యలు చేసి మానవత్వాన్ని చాటుకున్నారు.కొన్ని రోజులుగా మతిస్థిమితం కోల్పోయి భిక్షాటన చేస్తూ జీవితం కొనసాగిస్తు అన్న ఇద్దరినీ రాత్రి పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో రహదారి పక్కన నిద్రిస్తు చిరిగిన బట్టలు, పెరిగిన జుట్టుతో రోడ్లపై తిరుగుతుంటే పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్లి కడుపునిండా భోజనం పెట్టారు.ఆ ఇద్దరి వివరాలు తెలుసుకునే ప్రయత్నం చేయగా వాళ్లు మాట్లాడిన బాష అర్థం కాలేదని ఏసీపి రెహమాన్ తెలిపారు.అన్నం ఫౌండేషన్ అనాధ ఆశ్రమంకి తరలించారు.స్థానికులు ఏసీపీ రెహమాన్ నీ ఎస్సై రామారావుని మరియు సిబ్బందిని అభినందించారు.



# శ్రీ కృష్ణ ప్రసాద్ స్కూల్ విద్యార్థులకు వైద్య పరీక్షలు






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
విద్యార్థులు ఆరోగ్యవంతంగా వుంటేనే ఉన్నత చదువులలో రాణించడానికి సాధ్యమవుతుందని కెపియం స్కూల్ చైర్ పర్సన్ నిష్ఠాశర్మ అన్నారు.స్కూల్ చైర్ పర్సన్ చొరవ తీసుకుని పేద విద్యార్థులకు వైద్య సమస్యలు రాకుండా రోగాల బారిన పడకుండా పాఠశాలలో ముందస్తుగా వైద్య పరీక్షలు నిర్వహించాలనే సంకల్పంతో గురువారం మెడికల్ క్యాంపు ఏర్పాటు చేశారు. ప్రముఖ వైద్యనిపుణులు డా. బి. స్వర్ణ కుమారి, డాక్టర్ కె. రాజశేఖర్ గౌడ్, డా.పరుచూరి వెంకటేశ్వర్రావు, డా. బి. సీతారాం, డాక్టర్ కె. శ్రీధర్ గౌడ్, డా. జి. భార్గవ్, డాక్టర్ ఎం. నాగేశ్వర్ రావు, డాక్టర్ సోహైల్,డాక్టర్ ఎన్. వేణు మాధవరావు గారి ఆధ్వర్యంలో విద్యార్థులకు న్యూరాలజీ, గైనకాలజీ, పీడియాట్రిక్స్, కంటి, దంత, గుండెకు సంబంధమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి దృష్టిలోపం, కంటి సమస్యలున్నట్లు గుర్తించిన విద్యార్థులందరికీ మరోసారి కంటి పరీక్షలు నిర్వహి



స్తామని వైద్యులు వెల్లడించారు.విద్యార్థులు ఎత్తుకు తగ్గట్టు బరువు ఉండాలని,ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని సూచించారు. పౌష్టికాహారం లోపం వల్ల కలిగే ఆరోగ్య సమస్యలపై విద్యార్థులకు వైద్యులు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏఆర్ ఏసీపీ సుశీల్ సింగ్, నర్సయ్య, ఆర్ ఐ కామరాజు , ప్రిన్సిపల్ శ్రీనివాస్ రాజు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలను భర్తీ చెయ్యాలి

**-ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ముందు మోకాళ్ళపై నిరసన , -జాబ్ క్యాలెండర్ విడుదల చేయాలని చాంద్ పాషా డిమాండ్**

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –**
తెలంగాణ రాష్ట్రంలో వివిధ ప్రభుత్వ శాఖల్లో ఉద్యోగ ఖాళీలను వెంటనే భర్తీ చేయాలని ఏఐవైఎఫ్ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం జూలూరుపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలోని అంబేద్కర్ విగ్రహం ముందు కళ్లకు గంతలు కట్టుకొని మోకాళ్లపై నిరసన తెలిపారు.ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి ఎస్కె చాంద్ పాషా మాటాడుతూ ఖాళీగా ఉన్న ప్రభుత్వ ఉద్యోగాలను తక్షణమే భర్తీ చేయాలని, జాబ్ క్యాలెండర్ ను విడుదల చేయాలని డిమాండ్ చేసారు.ఏఐవైఫ్ జిల్లా సమితి పిలుపులో భాగంగా అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళ కు గంతలు కట్టుకొని మోకాళ్ళపై నిరసన తెలిపామన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 18నెలలు పూర్తికావస్తున్నా ఉద్యోగ నోటిఫికేషన్ ను విడుదల చేయకుండా కాలయాపన చేస్తుందన్నారు. గత ప్రభుత్వ పాలనలో ఉద్యోగ అవకాశాలు లేక నిరుద్యోగులు తీవ్రంగా నష్టపోయారని,గత పాలకులు పోకడలను



అవలంబించకుండా కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్ర యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఉద్యోగ నోటిఫికేషన్ ను విడుదల చేసి ప్రభుత్వ శాఖల్లోని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని కోరారు.రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం నిరుద్యోగులకు నిరుద్యోగ భృతిని ఇవ్వాలని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి చాంద్ పాషా డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ జిల్లా సమితి సభ్యులు పసుపులేటి పవన్, చాపలమడుగు హర్షవర్ధన్, జస్వంత్, రుషి, సంపత్, వెంకట్, యాకుబ్ పాషా, సుమన్, వెంకటేష్, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 42% రిజర్వేషన్ కల్పించిన రాష్ట్ర ప్రభుత్వం

**– హర్షం వ్యక్తం చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బిక్షమయ్య.**

**అశ్వాపురం, సూర్య (మేజర్ న్యూస్)–**



మండలం కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఓరుగంటి వీరయ్య భవనంలో టీపీసీసీ పిలుపుమేరకు బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల అమలుకు ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని హర్షం వ్యక్తం చేస్తూ మండల కేంద్రాల్లో మండల అధ్యక్షుడు ఓరుగంటి బిక్షమయ్య ఆధ్వర్యంలో బాణాసంచాలు కాల్చుతూ సంబరాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గాదె కేశవరెడ్డి, ఓరుగంటి రమేష్ బాబు, భూరెడ్డి వెంకటరెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, బచ్చు వెంకటరమణ, కొండా బత్తుల ఉపేందర్, కృష్ణమాచారి, భూతం వెంకన్న, గుడ్ల వెంకన్న, వెంకటాచారి, అలిశెట్టి శ్రీను, కారం శ్రీను, రాసాల రాములు, తూము వీర రాఘవులు, గాదె ప్రతాప్ రెడ్డి, మట్టా వీరభద్రారెడ్డి ,గొల్లపల్లి నరేష్ కుమార్, ఎస్ కే . మోసిన్, హర్ష, వేముల విజయ్, కోలా శశికాంత్, సామకూరి వెంకన్న, బొబ్బల వీరన్న, సోడే వెంకటేశ్వర్లు, చెంచెల రాము, శ్రీను, రావులపల్లి నరసింహారావు, సింగం శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలి

**-పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలి, -ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్య దర్శి కారం పుల్లయ్య**

**బూర్గంపాడు, సూర్య( మేజర్ న్యూస్ )–**
ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపాలని, పోడు రైతులకు పట్టాలు ఇవ్వాలని,సాగులో ఉన్న రైతులకు రైతు బంధు ఇవ్వాలని ఆదివాసి గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కారం పుల్లయ్య అన్నారు.బూర్గంపాడు మండలంలోని సోంపల్లి పంచాయతీ పరిధిలో బుడ్డ గూడెం గ్రామంలో పోడు రైతుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫారెస్ట్ అధికారులు జోక్యం ఉండకూడదని ఆయన అన్నారు. గత 35 సంవత్సరాల నుండి సాగు చేస్తున్న బుడ్డగూడెం ఆదివాసి గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఇకనైనా ఆపాలన్నారు. ఫారెస్ట్ అధికారుల వేధింపులు ఆపకపోతే పెద్ద ఎత్తున గిరిజనులతో ఐటీడీఏ పీవో ఆఫీసు ముందు ధర్నా ఆందోళన చేస్తామని తెలిపారు. ఫారెస్ట్ అధికారులు ఈ ప్రాంతంలో గిరిజనేతరులకు అనుకూలంగా వ్యవహరిస్తున్నారన్నారు. ప్రభుత్వం భూమిని ఫారెస్ట్



భూమి అని చెప్పి గిరిజనులను మోసం చేస్తున్నారన్నారు. ఆదివాసి గిరిజనులను ఫారెస్ట్ అధికారులు అనేక రకాల ఇబ్బందులు గురి చేస్తున్నారని ఆరోపించారు. సాగులో ఉన్న గిరిజనుల భూమిని బలవంతంగా తీసుకునేందుకు ఫారెస్ట్ అధికారులు కుట్రలు పన్ను తున్నారన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బత్తుల వెంకటేశ్వర్లు, కుర్సు వెంకటేశ్వర్లు, మీడియం పుల్లయ్య, కుర్సు సైదమ్మ, శాంతమ్మ, మడకం నాగమణి, సోడే సీత, తాటి శాంతమ్మ, తాటి వీరబ్ర్రదమ్మ, మడకం సుశీల, కారం సుజాత ,తాటి విజయ్, పాల్గొన్నారు.

# భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించిన జిల్లా ఎస్పీ



**భద్రాచలం,సూర్య (మేజర్ న్యూస్)–**



ఎగువన కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో గోదావరి నది ఉధృతి పెరుగుతున్నందున లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచించారు. శుక్రవారం భద్రాచలం కరకట్ట వద్ద గోదావరి నది ఉధృతిని పరిశీలించి అక్కడ ఉన్న అధికారులకు ఎస్పీ పలు సూచనలు చేశారు. విపత్కర సమయాలలో ప్రజలకు అండగా ఉండేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడు సిద్ధంగా ఉందని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో ప్రజలు డయల్ 100 నకు ఫోన్ చేసి పోలీసు వారి సేవలు వినియోగించుకోవాలని సూచించారు. వరదల నేపథ్యంలో పోలీసు శాఖ తరపున ఐదు డిడిఆర్ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు.

# కరెంట్ షాక్‌తో రైతు మృతి

**వేంసూరు/సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
వేంసూరు మండల పరిధిలోని చౌడవరం గ్రామంలో శుక్రవారం నాడు కరెంట్ షాక్ తగిలి రైతు మృతి చెందిన ఘటన చోటు చేసుకున్నది. ఉదయం తన పొలంలోని మోటార్ వైర్ మారుద్దామని ఆ మోటర్ వైర్ వర్షం వల్ల తడిచి ఉన్న వైర్ ను పట్టుకోవడం వలన కరెంట్ షాక్ అక్కడికక్కడే చల్లగుండ్ల నాగార్జున (55) అనే రైతు చనిపోవడం జరిగింది. పోలీసు వారు మృతదేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించి విచారణ చేపట్టినారు.



# నాగార్జునసాగర్ నీళ్లు వదిలి రైతులకు న్యాయం చేయాలి....పసుమర్తి

### -రైతుల పక్షాన మంత్రి తుమ్మలకు వినతి

**కల్లూరు జులై11(సూర్య న్యూస్):**

ఎండి పోతున్న పంటలకు సాగర్ కాలువ ద్వారా నీళ్లు ఇచ్చి రైతులను ఆదుకోవాలని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మలకు కల్లూరు మండల రైతులు వేడుకున్నారు.ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కమిటీ సభ్యులు పసుమర్తి చందర్రావు అధ్యక్షతన కల్లూరు మండల రైతుల ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కమిటీ సభ్యులు చందర్రావు రైతుల పక్షాన మాట్లాడుతూ కల్లూరు మండలంలో రైతులు వర్షాన్ని నమ్ముకొని రెండు వారాలు ముందుగా దుక్కులు దున్నుకొని కరివేత చల్లగా రుతుపవనాలు వెనక్కు వెళ్లడంతో, నాగార్జునసాగర్ కాలవ ఆయకట్టున ఉన్న రైతుల వరి పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర రైతులకు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు 500 బోనస్,రైతుభరోసా ఇలా చాలా రకాలుగా రైతులకు మేలు చేసారని ఖమ్మం జిల్లాలోనే వరి ఎక్కువగా పండించే కల్లూరు మండలంలో సుమారు 33 వేల ఎకరాలు (ఇందులో 80% వరి పండించే రైతులే అధికం) ఇప్పుడు నీళ్లు లేక వరి పొలాలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని రైతులకు ఇంత మేలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల వరి పొలాలు ఎండిపోకుండా చూడాలని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, స్థానిక మండలం నివాసి తెలంగాణ



రాష్ట్ర రెవెన్యూ శాఖ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి,తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి పత్రిక ముఖంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీళ్లు వదిలాలని రైతుల పక్షాన విన్నవించుకుంటూ, అలానే కల్లూరు మండలంలో రైతులు యూరియా కొరతతో కొంతమేర ఆవేదనకు గురవుతున్న నేపథ్యంలో రైతులకు సరిపడా యూరియాను కూడా అందుబాటులో ఉంచాలని పత్రికా సమావేశం లో రైతుల పక్షాన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ని వేడుకున్నారు.

ఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ జెడ్పిటిసి కో ఆప్షన్ సభ్యులు షేక్ యాకూబ్ అలీ, కల్లూరు మాజీ సర్పంచ్ బంకా బాబు, నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు కళ్యాణ వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి వెంగళరావు, సత్తెనపల్లి చిన్న కన్నయ్య,మిట్టపల్లి వెంకటేశ్వరరావు, యాస శ్రీకాంత్,కుసునూరు బాల నాగేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, గుండ్ల రవీంద్ర, కిష్టంశెట్టి కొండలు,రాము, అబ్బూరి శ్రీను, షేక్ మైబు, మారబోయిన శ్రీను, దొంగల కృష్ణ,కర్నాటి పిచ్చిరెడ్డి,దాసరి వెంకటేశ్వరరావు, షేక్ యూసుబ్, కుంచాల గురువయ్య,కొత్తపల్లి వీరేంద్ర తదితర రైతులు పాల్గొన్నారు.

# కవితమ్మ నోరు జారకు....- సిపిఐ

**కల్లూరు జులై11(సూర్య న్యూస్):**



కవితమ్మ నోరు జారకు, కమ్యూనిస్టులు గురించి తెలుసుకో.. నీ అయ్యని అడుగు చెబుతాడు. కమ్యూనిస్టులకు సిపిఐ పార్టీకి బీసీలపై ప్రేమ లేదంటూ అవాకులు చవాకులు చేస్తున్న కవితమ్మ కమ్యూనిస్టులు చరిత్ర తెలుసుకోవాలంటే కమ్యూనిస్టులను తక్కువ చేసి మాట్లాడితే ఏ గ్రామానికి రావు అని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు శుక్రవారం హెచ్చరించారు. కల్లూరు లోని సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం మండల కార్యదర్శి దామాల దయాకర్ రావు అధ్యక్షతన శుక్రవారం జరిగింది.అదికారములో ఉన్న పది సంవత్సరాలు బీసీలు గురించి, బీసీ రిజర్వేషన్ల గురించి మాట్లాడిన కల్వకుంట్ల కవితకు జైలుకు పోయి రావడంతోనే బీసీలు, బీసీ రిజర్వేషన్లు గుర్తొచ్చాయని, కమ్యూనిస్టులు చరిత్ర కమ్యూనిస్టుల త్యాగాలు తెలుసుకొని మాట్లాడితే మంచిదని తెలంగాణ సాయుధ పోరాటం నిర్వహించి వేల మంది అమరులైన చరిత్ర కమ్యూనిస్టులకు ఉందని ,నీకు ఏ చరిత్ర ఉందో జైలుకుపోయిన చరిత్ర తప్ప ఒక మహిళ లిక్కర్ కేసులో జైలుకు పోయి రావడం సిగ్గుగా లేదా అంటూ ఆయన ప్రశ్నించారు. ప్రజా సమస్యలు పక్కనపెట్టి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాడే కమ్యూనిస్టులు గురించి మాట్లాడటం సూర్యుడి మీద ఉమ్మి వేయడమేనని విమర్శించారు .ఈ కార్యక్రమంలో వేము రాంబాబు, దామల దయాకర్ రావు, పిచ్చయ్య పాల్గొన్నారు.

# దాతృత్వం చాటుకున్న బిఆర్ఎస్ నేత డాక్టర్ లక్కీనేని

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 11 :**

మున్సిపాలిటీ పట్టణ పరిధిలో పలు రకాల సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న పలువురికి మాజీ జెడ్పిటిసి డాక్టర్ లక్కినేని రఘు తన దాతృత్వాన్ని చాటుకున్నారు అనంతరం వారికి కొంత తన వంతుగా ఆర్థిక సహాయం కూడా అందిస్తూతనదైన శైలిలో ఒక ముద్రను కూడా వారిలో వేసుకున్నారు స్వతహాగా రాజకీయ రంగంలో ప్రజా సేవలు అందించే కుటుంబం నుంచి వచ్చిన ఆయన రకరకాల సమస్యలతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న వారి వివరాలు స్వయంగా క్షుణ్ణంగా అడిగి తెలుసుకుని స్వతహాగా వారి కుటుంబాలకు వెళ్లి తన వంతు ఆర్థిక సహాయం అందిస్తూ అట్టివారికి ధైర్యం అందిస్తూ అధైర్య పడకండి అందరికీ అండగా ఉంటాం అని భరోసా ఇస్తూ బాధితులకు కొండంత అండగా నిలుస్తున్నారు మన డాక్టర్ లక్కినేని ప్రముఖ సైకిల్ సీనియర్ మెకానిక్ తన కాలికి గాయమై ఇంటికి పరిమితం అవడంతో కుటుంబం పరిస్థితులు ఎదుర్కొంటున్న సమయంలో స్థానికుల ద్వారా తనదైన శైలిలో సమాచారాన్ని స్వీకరించి 25 కేజీల బియ్యం నగదు రూ 3000 వారికి అందించారు ప్రముఖ పాత్రికేయులు ఉబ్బన. బాబురావు( చంటి మన తెలంగాణ) తన కాలుకి గాయమై వైద్య సహాయం పొందుతుండగా వైద్య ఖర్చుల నిమిత్తం వారికి రూ 3 వేల రూపాయల నగదు అందించారు. కప్పలబంధం రోడ్లో తోట ధర్మ తండ్రి దశ దిన కర్మలో పాల్గొని వారి కుటుంబ సభ్యులకు రూ 5000 రూపాయల నగదు అందించి కుటుంబ సభ్యులను ఓదార్చారు ద్విచక్ర వాహన ప్రమాదంలో గాయపడిన పుల్లయ్య బంజర రోడ్డుకు చెందిన కుండలాలయను



పరామర్శించి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు కోట శివయ్య సతీమణి సులోచన గుండె సంబంధిత వ్యాధితో ఖమ్మంలోని ఒక ప్రముఖ ప్రైవేట్ వైద్యశాలలో చికిత్స పొందుతుండగా ఆయన వారిని సందర్శించి భయపడవద్దు ధైర్యంగా ఉండాలని వారికి చెప్పి అక్కడి వైద్యులతో స్వయంగా మాట్లాడి మెరుగైన వైద్య సహాయం అందించాలని కోరారు ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు తన వంతు సహకారం అందిస్తూ అండదండగా నిలుస్తున్న డాక్టర్ లక్కినేని రఘు సేవలు ఎంతో అభినందనీయమని ప్రజలందరూ చర్చించుకుంటున్నారు.

# 13న జర్నలిస్టుల మహాసభను విజయవంతం చేయండి

### -టి యు డబ్ల్యూ జే (ఐ జే యూ) ఖమ్మం నగర కమిటీ

**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**





తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీయూడబ్ల్యూజే- ఐజేయూ) యూనియన్ ఖమ్మం నగర మహాసభ ఈ నెల 13న (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఖమ్మం జిల్లా పరిషత్ మీటింగ్ హాల్లో జరుగుతుందని యూనియన్ నగర అధ్యక్ష కార్యదర్శులు మైస పాపారావు, చెరుకుపల్లి శ్రీనివాస్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మహాసభలో రాష్ట్ర యూనియన్ ప్రధాన కార్యదర్శి కే రామ్ నారాయణ ముఖ్య అతిథిగా పాల్గొంటారని పేర్కొన్నారు. అతిథులుగా యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మాటేటి వేణుగోపాల్ , రాష్ట్ర సమితి సభ్యులు సామినేని మురారీ, యూనియన్ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఏనుగు వెంకటేశ్వరావు, ఎలక్ట్రానిక్ మీడియా రాష్ట్ర నాయకులు నర్వనేని వెంకట్రావు, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా కార్యదర్శి కనకం సైదులు, ఇతర జిల్లా నగర నాయకులు, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, డెస్క్ జర్నలిస్టులు, కెమెరా వీడియో జర్నలిస్టులు, ఫోటో జర్నలిస్టులు పాల్గొంటారని పేర్కొన్నారు. ఈ మహాసభలో ఖమ్మం నగరంలో ఉన్న జర్నలిస్ట్ లు పెద్దసంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని నగర నాయకులు విజ్ఞప్తి చేశారు.

# ఎమ్మెల్యే మట్టా రాగమయి కృషి తో గత డబల్ బెడ్ రూమ్ ఇల్లుకు మౌలిక వసతులు పూర్తి

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



శుక్రవారం ఖమ్మం కలెక్టరేట్ కార్యాలయం లో సత్తుపల్లి నియోజకవర్గం లోని రేజర్ల, యతాలకుంట,.పినపాక గ్రామాల్లో నిర్మాణం పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లును సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి కృషి తో ప్రత్యేక శ్రద్ధ తో మౌలిక వసతులు రోడ్లు, కరెంటు, డ్రైనేజి, మంచి నీటి సదుపాయాలు అన్ని పూర్తి చెయ్యటం జరిగింది.గతం లో గ్రామ సభ లు ద్వారా లబ్ధిదారులను ఎంపిక జరిగిన సందర్బంగా ఆ లబ్ధిదారులకు ఇల్లు నెంబర్ వారీగా ఆయా లబ్ధిదారులకు కేటాయించాలి అని ఖమ్మం జిల్లా కలెక్టర్ కు ఎమ్మెల్యే తెలియజేసినారు. పేద వాడికి ఇల్లు అందించాలి అని గతం లో పూర్తి కానీ డబల్ బెడ్ రూమ్ ఇల్లు మౌలిక వసతులు అధికారులు ద్వారా మాట్లాడి వారి ప్రత్యేక కృషి తో నిరుపేద లకు అందిస్తున్నందుకు లబ్ధిదారుల కుటుంబాల్లో ఎంతో సంతోషం అని ఇది కేవలం ఎమ్మెల్యే రాగమయి కృషి అని వారు ఈ సత్తుపల్లి నియోజకవర్గం లో గెలవటం, ప్రజల కష్టాలు తెలుసుకొని వారి సమస్యలు పరిష్కరించటం మా అదృష్టం అని లబ్ధిదారులు తమ సంతోషాన్ని తెలియజేసారు.

# ఘనంగా 75 వసంతాల వన మహోత్సవం

**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :**



ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరు పాడు గ్రామంలో ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో 75 వసంతాల వన మహోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. దీనికి ఎక్సైజ్ సీఐ చంద్రమోహన్ ముఖ్య అతిథిగా హాజరై తాటి, ఈత చెట్లను నాటారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై రేష్మ, ఎక్సైజ్ కానిస్టేబుల్ మూలాంకర్, రాధమ్మ, చెన్నమ్మ, నవ్య, గోపి, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కొండం కరుణాకర్ గౌడ్, నాయకులు గడ్డమీది వెంకటేశ్వర్లు, సంగయ్య ,కొండా మనోజ్, మొక్క నాగేశ్వరరావు , పంచాయతీ కార్యదర్శి సునీత తదితరులు పాల్గొన్నారు.

# డీలర్లు అక్రమాల నిలువలు చేస్తే కఠిన చర్యలు తప్పవు

– మండల వ్యవసాయ అధికారి వై . శ్రీనువాసరావు .

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

ఎరువుల క్రయ విక్రయములలో కుత్రిమ కొరత సృష్టించిన లేదా లింక్ పద్ధతిలో క్రమ విక్రయము జరిపిన కఠిన చర్యలు తప్పవు అని మండల వ్యవసాయ అధికారి వై . శ్రీనువాసరావు డీల్లరను ఆదేశించారు . శుక్రవారం సత్తుపల్లి పట్టణంలో ఆయిల్ ఫామ్ రైతుసంఘం నాయకులు మల్లారెడ్డి పూర్ణ చంద్రరెడ్డి స్థానికంగా ఒక ఎరువుల దుకాణంలో " మ్యూరీట్ ఆఫ్ పోటాష్ కొనుగోలు నిమిత్తం దుకాణ యజమాని సంప్రదించగా స్టాక్ లేదు అని చేపిన పిమ్మట మరియు వారి పిర్యదు మేరకు పట్టణంలో పలు ఎరువుల దుకాణలు సంబంధించిన గోడాములు తనిఖీ న్వాహించి డీలర్లకు కఠిన ఆదేశాలు జారి చేయటం జరిగింది . ఈ సందర్భంగా వ్యవసాయ అధికారులు మాట్లాడుతూ మండల వ్యాప్తంగా ఎరువుల కొరత లేదు అని ప్రస్తుతం మండలంలో సుమారు 170 టన్నులు యూరియా,140 టన్నులు పొటాషియం ,130 టన్నులు డి ఏ పి మరియు 500 టన్నుల మిశ్రమ ఎరువులు అందుబాటులో ఉన్నాయి అని డీలర్లు ఎవరుకూడా స్టాక్ ఉంచుకొని లేదు అని చెప్పిన లింక్ పద్ధతి లో ఎరువుల విక్రయించిన కఠిన చర్యలు



తీసుకుంటాము అని తెలుపారు. ఎరువుల కోరత క్రయవిక్రయలపై ఏమైన ఫిర్యాదులు ఉంటే ఈ నెంయిబర్బు రైతులు సంప్రందించవచ్చు అని తెలిపారు . అవి వై. శ్రీనువాసురావు, మండల వ్యవసామ అధికారి 8977748723,డీ. నరేష్, వ్యవసాయ విస్తరణ అధికారి, 92810 36987 సత్తుపల్లి,, కే. అశాజ్యోతి, వ్యవసాయవిస్తరణ అధికారి, 9281036988 తుబూరు, ఎస్ .అనూష వ్యవ సాయ విస్తరణ అధికారి, 9281036986 కాకర్లపల్లి, ఐ. సాయివసంతి వ్యవసాయ విస్తరణ అధికారి, 9281036985 బేతుపల్లి.

# బీసీ ఉద్యమాల ప్రతిఫలమే క్యాబినెట్ నిర్ణయం

– జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ .

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



శుక్రవారం నాడు స్థానిక సత్తుపల్లి పట్టణంలో గల జాతీయ బీసీ సంక్షేమ సంఘం ప్రాంతీయ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశాన్ని ఉద్దేశించి జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులు నారాయణవరపు శ్రీనివాస్ మరియు సిపిఐ పార్టీ నాయకులు దండు ఆదినారాయణ మాట్లాడుతూ కొన్ని దశాబ్దాలుగా బీసీ సంఘాలు చేస్తున్న ఉద్యమాల ఫలితంగానే నేడు కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్ యొక్క నిర్ణయాన్ని తీసుకుందని వారు తెలిపారు.గురువారం నాడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన క్యాబినెట్ సమావేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకోవటం బీసీ సంఘాలుగా స్వాగతిస్తున్నామని,తెలంగాణ బీసీ సమాజం కాంగ్రెస్ పార్టీకి ఎప్పుడు రుణపడి ఉంటుందని శ్రీనివాస్ తెలిపారు. అనంతరం బీసీ సంఘ కార్యాలయం ముందు టపాసులు పేల్చి సంబరాలు జరుపుకున్నారు .ఈ కార్యక్రమంలో చల్లారి వెంకటేశ్వరరావు,చింతలపాటి సత్యనారాయణ, తోట సుజలా రాణి,కమలపాషా,దూదిపాల రాంబాబు,నాగుల్ మీరా, కంటే అప్పారావు ,వినుకొండ కృష్ణ,విరివాడ నాగభూషణం,టోపీ శ్రీను,షరీఫ్,దుస్సా వెంకటేశ్వర్లు, కర్రీ కమలాకర్ ,మల్లెల శ్రీనివాస్,పామర్తి నాగేశ్వరావు,మార్బుల్ రామకృష్ణ ,మరీదు ప్రసాద్,అనేకమంది ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# జడ్పీ సీఈవో ఆకస్మిక తనిఖీ

-ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి, – విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలి
– అధికారులు పారిశుద్ధ్య కార్యక్రమాలను ముమ్మరంగా నిర్వహించాలి, – పాఠశాలలో మొక్కలు నాటిన జడ్పి సీఈఓ దీక్షా రైనా

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):



మండలం లోని ముష్టికుంట గ్రామాన్ని శుక్రవారం ఖమ్మం జడ్పీ సీఈవో దీక్ష రైనా ఆకస్మికంగా తనిఖీ చేశారు. డ్రై డే కార్యక్రమంలో భాగంగా వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పారిశుద్ధ్య కార్యక్రమాల్లో భాగంగా సీఈవో ఇంటింటికి వెళ్లి డీ వాటరింగ్ ఏ విధంగా చేస్తున్నారో పరిశీలించారు. గ్రామంలోని పారిశుద్ధ్య కార్యక్రమాలను పరిశీలించి పంచాయతీ సిబ్బందికి పలు సూచనలు చేశారు. గ్రామంలోని ప్రజలు వ్యక్తిగత శుభ్రతతో పాటు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునే విధంగా గ్రామపంచాయతీ సిబ్బంది తోపాటు అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు అవగాహన కల్పించాలన్నారు. స్థానిక జడ్పీ ఉన్నత పాఠశాలను సందర్శించి తరగతి గదులను, వంట గదులను తనిఖీ చేశారు. విద్యార్థుల యొక్క విద్యా బోధన, మధ్యాహ్న భోజన అమలు తీరు తదితర వివరాలను విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. స్వయంగా వారికి అందుతున్న వసతులను పర్యవేక్షించారు. పాఠశాలలోని సైన్స్ ల్యాబ్, డిజిటల్ క్లాస్ రూమ్ లను పరిశీలించారు. గత పదవ తరగతి విద్యార్థుల ఉత్తీర్ణత శాతాన్ని ప్రధానోపాధ్యాయురాలుని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని మెనూ ప్రకారం అందించాలని భోజనం నిర్వాహకులకు సూచించారు. వంట సరుకులు కూరగాయలను పరిశీలించి శుచి, శుభ్రతను తప్పనిసరిగా పాటించాలన్నారు. విద్యార్థులతో కలిసి సీఈవో దీక్ష రైనా సహపంక్తి భోజనం చేశారు. పాఠశాలలోని ఆవరణతో పాటు తరగతి గదులు శుభ్రంగా ఉండాలన్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవంలో భాగంగా పాఠశాల ఆవరణలో ఎంపీడీవో ఆర్ రమాదేవి, ప్రధానోపాధ్యాయురాలు భాగ్యలక్ష్మి లతో కలిసి ఆమె మొక్కలు నాటారు. విద్యార్థులకు ఉపయోగపడే విధంగా మొక్కలను పెంచవలెనని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ కార్యక్రమములో ఎంపీఓ వ్యాకరణం వెంకట సుబ్రహ్మణ్య శాస్త్రి, పంచాయతీ కార్యదర్శి సైదులు, పాఠశాల సిబ్బంది, పంచాయతీ, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గ్లోబల్ విస్తాలో బోనాల పండుగ సంబరాలు.

సూర్య ప్రతినిధి ఖమ్మం



స్థానిక రుద్రమ కోటలోని గ్లోబల్ విస్తా విద్యాసంస్థ ప్రాంగణంలో బోనాల పండుగను అత్యంత భక్తిశ్రద్ధలతో, సాంప్రదాయపరంగా ఎంతో వైభవంగా శుక్రవారం నిర్వహించారు. ఈ ప్రత్యేక వేడుకల్లో తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లంపాటి శ్రీవిద్య పాల్గొన్నారు. ఈ వేడుకల్లో విద్యార్థులు సాంప్రదాయ దుస్తుల్లో భాగస్వాములై బోనాలు నృత్యాలు పాటలు వినూత్న ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు. బోనాల పూజా కార్యక్రమాలు సంపూర్ణ పౌరాణిక విధానాల్లో నిర్వహించబడ్డాయి. ఈ సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలల డైరెక్టర్ శ్రీవిద్య మాట్లాడుతూ, ఇలాంటి పండుగలు విద్యార్థులు భారతీయ సాంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించడమే కాకుండా సమాజంతో అనుబంధాన్ని బలపరిచే అవకాశాన్ని కల్పిస్తాయని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీచైతన్య పాఠశాలల డీజీఎం చేతన్ మాధుర్ , పాఠశాల ప్రిన్సిపల్, విద్యార్థులు తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, అన్ని విభాగాల ఫెసిలిటేటర్స్ ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ను ప్రారంభించిన డాక్టర్ మట్టా దయానంద్

– 100 రోజుల కార్యాచరణ ప్రణాళిక లో బాగం గా మున్సిపల్ కార్మికులకు ఉచిత వైద్య, ఆరోగ్య శిబిరం.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



సత్తుపల్లి మున్సిపల్ ఆఫీస్ లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో 100 రోజులు కార్యాచరణ ప్రణాళిక లో బాగం గా రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ వైద్య, ఆరోగ్య శాఖ వారి సహకారం తో మున్సిపల్ పారిశుధ్య కార్మికులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన " ఉచిత వైద్య శిబిరం ను ప్రారంభించి, ఒక డాక్టర్ గా స్వయంగా పారిశుధ్య కార్మికులకు వైద్య చికిత్స లు చేసినారు.ఈ కార్యక్రమం లో మున్సిపల్ కమిషనర్ నరసింహ, సత్తుపల్లి ఏఎంసి చైర్మన్ దోమ ఆనంద్ బాబు, మున్సిపల్ వైస్ చైర్మన్ సుజల రాణి, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహ రావు, కమల్ పాషా, సత్తుపల్లి పట్టణ మాజీ కౌన్సిలర్స్, ప్రభుత్వ డాక్టర్స్, వైద్య సిబ్బంది, మున్సిపల్ అధికారులు, పారిశుధ్య కార్మికులు, సత్తుపల్లి పట్టణ,మండలం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బీసీ సెల్ ఆధ్వర్యంలో సంబరాలు!



కామేపల్లి సూర్య మేజర్ న్యూస్


తెలంగాణ ప్రభుత్వం బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించినందుకు గాను కామేపల్లి మండల బీసీ సెల్ అధ్యక్షుడు చల్ల మల్లయ్య ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేసి విజయోత్సవాలు జరుపుకున్నారు ఈ కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు దేవుళ్ళ రామకృష్ణ. బొడ్డు లక్ష్మీనారాయణ. రమేష్. ఉప్పలయ్య . వరికొల్లు సైదులు మండల పరిధిలోని అన్ని గ్రామాల బీసీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
శనివారం 12 జూలై 2025

## "ముసలిమడుగు" గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాలు పంపిణీ

**–చేసిన:– శాసనసభ్యులు మాళోత్ రాందాస్ నాయక్**

**వైరా సూర్యమేజర్ న్యూస్:౹**



వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోముసలిమడుగు గ్రామంలో 40 మంది ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీచేసినశాసనసభ్యులు మాలోత్రాందాస్ నాయక్.వారితో పాటు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి వారిలో ఎనుముల రేవంత్ రెడ్డి ప్రభుత్వంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రతి పేదవాడికి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు ఇచ్చి నివాసం లేని ఏ ఒక్కరు ఈ రాష్ట్రంలో ఉండకూడదని వారందరికీ నివాస గృహాలను ఇవ్వాలని ఉద్దేశంతో ఈరోజు కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రతి ఒక్కరికి అర్హులైన వారందరికీ ఇందిరమ్మ రాజ్యంలో ఇండ్లు నిర్మిస్తామని ఏదైతే హామీ ఇచ్చారో దాన్ని అమలు చేయడం కోసంనిరంతరంప్రజలకు అందుబాటులో ఉంటూ మనవైరానియోజకవర్గంలో ప్రతి గ్రామంలో ఇల్లు లేని ప్రతి నిరుపేదకు ఈనాడు వైరామండలం ముసలమడుగు గ్రామంలో 40 మంది లబ్ధిదారులకు ఈరోజు పట్టాల పంపిణీ చేయడం జరిగింది అంటే కాంగ్రెస్ పార్టీ ఎంత నిబద్ధతతో పనిచేస్తుందో ప్రజలు గమనించాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఈ సందర్భంగా తెలియజేసినారు....ఈ కార్యక్రమంలో టిపిసిసి ప్రధాన కార్యదర్శి నూతి సత్యనారాయణ, బొర్రా రాజశేఖర్,వైరా ,కొణిజర్ల,ఏన్కూరు ,జూలుర ఁపాడు,మండల కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకట నర్సిరెడ్డి, వడ్డేనారాయణ,స్వర్ణ నరేంద్ర, మంగీలాల్ ,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఏదునూరిసీతారాములు,దొడ్డపుల్లయ్య,నూతిబాబు,మల్లురామకృష్ణ,గణేష్, ఎద్దప్రోలులక్ష్మయ్య , పమ్మి అశోక్, పాలేటి నరసింహారావు, శీలం చంద్రశేఖర్ రెడ్డి, నర్వనేని అశోక్, బిడికె రత్నం,శ్రీరామనేని తిరుపతిరావు, నర్వనేని గోపాలరావు, యన్నం వెంకట కోటిరెడ్డి, మట్టూరి వెంకటేశ్వరరావు, మట్టూరి నాగేశ్వరరావు, నాగనబోయన క్రిష్ణ, గద్దె మల్లికార్జునరావు, గోసు రాధాకృష్ణ షేక్ సైదా, తదితరులు పాల్గొన్నారు

## సాగు నీరు విడదల చేసి రైతు లను ఆదుకోవాలి

**– సిపిఎం డివిజన్ కార్యదర్శి సత్యనారాయణ రెడ్డి**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 11 :**



ఖరీఫ్ సీజన్లో సాగు చేసిన పంటలు వర్షాలు లేక ఎండిపోతున్నాయని ప్రభుత్వం వెంటనే సాగునీరు విడుదల చేసి రైతులను ఆదుకోవాలని సిపిఎం సత్తుపల్లి డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ వర్షాలు అనుకూలంగా పడతాయని ముందస్తు వర్షాలు కురవడంతో రైతులు పంటలు సాగు చేశారని, వర్షాలు వ్యవసాయానికి సరిపడా పడకపోవడంతో భూమిలో తేమ లేక మొలిచిన విత్తనాలు మొక్కలు ఎండిపోతున్నాయని దీనివల్ల రైతులు పెట్టుబడి రూపంలో నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. డివిజన్లో యూరియా కొరత లేకుండా రైతుల అవసరాల సరిపడా సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలోని ముగ్గురు మంత్రులు జోక్యం చేసుకొని సీతారాం ప్రాజెక్టుగాని సాగర్ జలాలుగాని విడుదల చేసి రైతును ఆదుకోవాలని ప్రభుత్వాని కోరారు.. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి మాదాల వెంకటేశ్వరరావు, సిపిఎం డివిజన్ కమిటీ సభ్యులు తన్నీరు కృష్ణార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు

## తీర్థయాత్రలకు వెళ్లే వారికోసం ప్రత్యేక రైళ్ళను అందుబాటులోకి తీసుకొచ్చిన రైల్వే శాఖ

**–విలేకరుల సమావేశంలో ఐ ఆర్ సి టి సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి వెంకటేష్**

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**




తీర్థ యాత్రలకు వెళ్ళే వారికోసం రైల్వే శాఖ ప్రత్యేక రైళ్లను అందుబాటులోకి తీసుకొచ్చిందనీ,తెలుగు రాష్ట్రాల ప్రజల కోసం జూలై 19 వ తేదీ నుండి జూలై 26 వ తేదీ వరకు ప్రత్యేక ప్యాకేజీని "భారత్ గౌరవ్ టూరిస్ట్ ట్రైన్" ద్వారా హైదరాబాద్ నుండి ప్రారంభిస్తున్నట్లు ఐ.ఆర్. సి.టి.సి టూరిజం అసిస్టెంట్ మేనేజర్ పి.వి. వెంకటేష్ తెలిపారు. శుక్రవారం ప్రెస్ క్లబ్లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన యాత్రకి సంబందించిన వివరాలు వెల్లడించారు.ప్యాకేజీ వివరాలు: దివ్యదక్షిణయాత్ర జ్యోతిర్లింగంతో (%ాజ్ఞదీ+%45):(తిరువణ్ణామలై, రామేశ్వరం, మధురై, కన్యాకుమారి, త్రివేంద్రం, తిరుచ్చి, తంజావూరు) ఈ యాత్ర జూలై 19 వ తేదీన ప్రారంభమై 26 వ తేదీ వరకు ఉంట్టుంది. దీనికి ఒక్కొకరికి సాధారణ టికెట్టు ధర 14100, 3 ఏసీ ధర 22300, 2 ఏసీ ధర 29200 ఉంటుంది. ఈ యాత్ర సికింద్రాబాద్, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, ఖమ్మం, మధిర, విజయవాడ, తెనాలి, ఒంగోలు, నెల్లూరు, గూడూరు, రేణిగుంట మీదుగా వెళ్తుంది. సౌకర్యాలు: రైలు, బస్సు, హెూటల్, అన్ని భోజనాలు (ఉదయం అల్పాహారం, భోజనం రాత్రి భోజనం), వాటర్ బాటిల్ , టూర్ ఎస్కాట్ సేవలతో సందర్శనా స్థలాలు, (అదనపు ఖర్చు లేదు), ప్రయాణ బీమా అలాగే రైల్వే స్టేషన్ నుండి దేవాలయాలకు ప్రయాణం పూర్తిగ ఉచితం. ప్రతి రైలు లో 639 మంది ప్రయాణికులు ఉంటారు. ప్రతి 70 మందికి ఇద్దరు కోర్డినేటర్లు అందుబాటులో ఉండి అన్ని సావకార్యాలు సమకురుస్తారు. కోచ్ కి ఒక సెక్యూరిటీ గార్డ్ అలాగే రైలు లో సీసీ కెమెరాలతో కూడిన భద్రత ఉంటుందని తెలియజేశారు. టికెట్ బుక్ చేసుకోవాలనుకునే వారు వివరాలకు 9701360701,9281495845 ,9281495843, 928 1030749 లకు సంప్రదించాలని. మరిన్ని వివరణలకు www.irctctourism.com వెబ్సైట్ ని సంప్రధించాలని తేలిపారు. ఈ కార్యక్రమంలో ఐ.ఆర్.సి.టి.సి.టూరిజం మానిటర్లు ఎం. శ్రీకాంత్, కే ప్రశాంత్ ట్రావెల్ ఏజెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## స్ఫూర్తి కుటుంభం తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణం నందు ఘనంగా శ్రీ విశ్వ గురుపౌర్ణమి వేడుకలు



**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

ఆధ్యాత్మిక గురువు శ్రీ గురు విశ్వస్ఫూర్తి స్థాపించిన స్ఫూర్తి కుటుంబం– తెలంగాణ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణంలోని రోటరీ నగర్ ప్రాంతంలో గల ఎస్.ఆర్. ఫంక్షన్ నందు వారి భక్తులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గవర్నమెంట్ మెడికల్ కాలేజి వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి ప్రొఫెసర్ సి. సరిత ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభోపన్యాసం చేశారు.ఈ సందర్భంగా సభనుద్దేశించి మాట్లాడుతూ, "ఇతరుల భావాలను అర్ధం చేసుకుని, సానుభూతితో వారికి సహాయం చేయాలనే ఆలోచనను కలిగించే భావమే – మానవత్వం. కానీ సామజిక వాస్తవిక పరిస్థితులు దానికి విరుద్ధంగా ఉండి, పరస్పర అనుమానం, అవమానం, అహంకార, శతృభావం వంటివి, మనిషికి వారసత్వంగా వస్తున్నాయనీ, వాటి ఫలితంగా మనిషి నైతిక పతనం చెందుతూ, మానవ సమాజం వినాశనం వైపు వడివడిగా అడుగులు వేస్తుందన్నారు.మనిషిలో పశుత్వాన్ని, క్రూరత్వాన్ని తొలగించి, మానవ సహజ తత్వమైన మానవత్వాన్ని మనిషిలో నాటడమే దీనికి ఏకైక పరిష్కారమని,మనిషిలో మానవత్వం – సమాజంలో ఆత్మీయతా భావం స్థాపించడమే లక్ష్యంగా, శ్రీశ్రీశ్రీ గురు విశ్వస్ఫూర్తి వారు, వారి జీవితాన్ని మానవ జాతికి అంకితం చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన మరొక ఆత్మీయ అతిథి ఖమ్మం డిస్ట్రిక్ట్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రాజశేఖర్ మాట్లాడుతూ, " మనిషిలో మానవత్వం పెంపొందించడానికి , అలాగే ఆధ్యాత్మికంగా ప్రస్థానం సాగించడానికి "ధ్యానమనోప్రస్థాన (ఆసన – ప్రాణాయామ –ధ్యాన) సాధనను శ్రీ గురు విశ్వస్ఫూర్తి సూత్రీకరించి మానవాళికి మార్గోపదేశం చేస్తున్నారు. ఇలాంటి గురువు దొరకడం జన్మ ధ్యన్యతే" అని తెలియజేసారు. అలాగే ఈ కార్యక్రమాలలో మరొక వైద్యాధికారి డాక్టర్ డి. రామారావు కూడా ప్రసంగిస్తూ "మానవులంతా మానవతతో, వసుదైక కుటుంబంగా "గ్లోబల్ మానవతా స్ఫూర్తిని నెలకొల్పడమే ధ్యేయంగా, ఈ ట్రస్ట్ అవిరామ కృషి చేస్తుంది" అని తెలియజేసారు. ఈ గురు పౌర్ణమి కార్యక్రమంలో 300 మంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలోట్రస్టీ శ్రీ జె. వెంకటేశ్వరరావు, ట్రస్ట్ జోనల్ ఇంచార్జి శ్రీ ఎన్. రవికుమార్ లతో పాటు,, శ్రీ కె. వెంకటేష్, కె. రాధాకృష్ణ, శ్రీకళా రెడ్డి, శ్రీమతి శ్రీలత, తదితరులు పాల్గొన్నారు.

## నాగార్జునసాగర్ కాలువకు నీళ్లు వదిలి రైతులకు న్యాయం చేయండి పసుమర్తి



**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ జూలై 11 :** ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కమిటీ సభ్యులు పసుమర్తి సీత చందద్రావు అధ్యక్షతన రైతు పక్షం ఆధ్వర్యంలో పత్రికా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఖమ్మం జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ కమిటీ సభ్యులు పసుమర్తి చందద్రావు రైతుల పక్షాన మాట్లాడుతూ మండలంలో రైతులు వర్షాన్ని నమ్ముకొని రెండు వారాలు ముందుగా దుక్కులు దున్నుకొని కరివేత చల్లగా రుతుపవనాలు వెనక్కు వెళ్లడంతో నాగార్జునసాగర్ కాలవ ఆయకట్టున ఉన్న రైతుల వరి పొలాలు నీళ్లు లేక ఎండిపోతున్నాయని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రిగా తుమ్మల నాగేశ్వరరావు ప్రమాణస్వీకారం చేసిన తర్వాత తెలంగాణ రాష్ట్ర రైతులకు కాంగ్రెస్ పార్టీ రెండు లక్షల రైతు రుణమాఫీ, సన్నరకం వరి ధాన్యానికి క్వింటాకు 500 బోనస్,రైతుబంధు ఇలా చాలా రకాలుగా రైతులకు మేలు చేసారని ఖమ్మం జిల్లాలోనే వరి ఎక్కువగా పండించే కల్లూరు మండలంలో సుమారు 33 వేల ఎకరాలు (ఇందులో 80% వరి పండించే రైతులే అధికం) ఇప్పుడు నీళ్లు లేక వరి పొలాలు ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయని రైతులకు ఇంత మేలు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతుల వరి పొలాలు ఎండిపోకుండా ఉండాలని స్థానిక శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్, తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ తుమ్మల నాగేశ్వరరావు స్థానిక మండలం నివాసి గౌరవనీయులు తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క కి పత్రిక ముఖంగా నాగార్జునసాగర్ ఎడమ కాలువకు నీళ్లు వదిలాలని రైతుల పక్షాన విన్నవించుకుంటూ అలానే కల్లూరు మండలంలో రైతులు యూరియా కొరతతో కొంతమేర ఆవేదనకు గురవుతున్న నేపథ్యంలో రైతులకు సరిపడా యూరియాను కూడా అందుబాటులో ఉంచాలని పత్రికా సమావేశం లో రైతుల పక్షాన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కి విజ్ఞప్తి చేసుకోవడం జరిగిందిఈ కార్యక్రమంలో కల్లూరు మాజీ జడ్పిటిసి షేక్ యాకూబ్ అలీ, మాజీ సర్పంచ్ బంకా బాబు, నాగార్జునసాగర్ ఆయకట్టు రైతులు కళ్యాణ వెంకటేశ్వరరావు, తుమ్మలపల్లి వెంగళరావు, సత్తెనపల్లి చిన్న కన్నయ్య, యాస శ్రీకాంత్,కుసునూరు బాల నాగేశ్వరరావు, జక్కంపూడి కిషోర్, గుండ్ల రవీంద్ర, కిష్టంశెట్టి కొండలు, అబ్బూరి శ్రీను, షేక్ మైబు, మారబోయిన శ్రీను, దొంగల కృష్ణ,కర్నాటి పిచ్చిరెడ్డి,దాసరి వెంకటేశ్వరరావు, షేక్ యూసుబ్, కుంచాల గురువయ్య , రైతులు పాల్గొన్నారు.

# పాముపోడపై ఫెలుజిత్ ప్రభావం - వరి రైతులకు బేయర్ నుంచి శక్తివంతమైన పరిష్కారం:

ఖమ్మం మేజర్ న్యూస్ :



వరి సాగులో రైతులను ఇబ్బందులు పెట్టే పాముపోడ తెగులు నియంత్రణ కోసం బేయర్ కొత్తగా తయారు చేసిన 'ఫెలుజిత్' అనే శిలీంధ్ర సంహారిణిని దేశవ్యాప్తంగా విడుదల చేసింది. వ్యవసాయం, ఆరోగ్య సంరక్షణ వంటి జీవశాస్త్ర రంగాలలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన బేయర్ సంస్థ, వరి పంటకు అన్ని భాగాల్లోనూ రక్షణ కల్పించే విధంగా పెన్‌ఫ్లుఫెన్, టెబుకొనజోల్ అనే రెండు క్రియాశీల పదార్థాలతో ఈ ప్రత్యేక ఫార్ములాను రూపొందించింది. దీనివల్ల పాముపోడ తెగులు నిరోధించబడడంతో పాటు పంట దిగుబడిలో నాణ్యత పెరుగుతుందని పేర్కొంది. వివిధ తెగుళ్లు, వ్యాధులతో పోరాడుతున్న రైతాంగానికి ఇది దోహదం చేస్తుందని బేయర్ తెలిపింది. సాధారణ మార్కెట్ ఉత్పత్తుల కంటే రెండు రెట్లు ఎక్కువ సామర్థ్యం కలిగిన ఫెలుజిత్ ఒక్క స్ప్రేనే సమర్థవంతమైన వ్యాధి నియంత్రణను అందిస్తుందని, రైతులు వేర్వేరు రకాల మందులు వాడాల్సిన అవసరం లేకుండా, దాంతో సమయం, ఖర్చు రెండింటినీ ఆదా చేసుకోగలరని పేర్కొంది. దీనివల్ల రైతుల పంటలపై వ్యాధుల ప్రభావం తగ్గి, వారిని ఆర్థికంగా ముందుకు నడిపిస్తుందని వివరించింది. "రైతులు తక్కువ ఖర్చుతోనే ఫలితాలు పొందుతూ, పాముపోడ తెగులు నియంత్రణకు శాశ్వత పరిష్కారాన్ని ఈ ఫెలుజిత్ అందిస్తుంది. వరి పంటల ద్వారానే ప్రపంచ ఆహార భద్రతకు బలం చేకూరుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో ఈ వినూత్న పరిష్కారం రైతుల లాభాలను మెరుగుపరుస్తుంది" అని బేయర్ క్రాప్ సైన్స్ విభాగం క్లస్టర్ కమర్షియల్ లీడ్ మోహన్‌బాబు తెలిపారు. రైజోక్టోనియా అనే జీవి వల్ల ఏర్పడే పోడ తెగులును నిరోధించడానికి ఫెలుజిత్‌లోని ద్వంద్వ క్రియ ఫార్ములా ప్రభావవంతంగా పనిచేస్తుందని సంస్థ తెలిపింది. ఇది యూఎస్‌పీ ద్వారా స్థిరమైన వ్యవసాయ పద్ధతులకు మద్దతు ఇస్తుందని పేర్కొంది. 320 మి.లీ, 1 లీటరు బాటిళ్లలో ఈ ఉత్పత్తి జూలై నుంచి ముఖ్యమైన వరి పండించే రాష్ట్రాల్లో అందుబాటులో ఉంటుందని తెలిపింది.

# తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప అవార్డు

### - మెడికల్ సూపరిండెంట్ డాక్టర్ కృపా ఉషా శ్రీ

తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-



తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రికి మెరుగైన సేవలు అందించినందుకు గాను జాతీయ ఆరోగ్య మిషన్ ఆధ్వర్యంలో ఇచ్చే కాయకల్ప అవార్డుకి ఎంపికైనందుకు చాలా సంతోషంగా ఉందని డాక్టర్ కృపారాణి సంతోషాన్ని వ్యక్తపరిచారు.జాతీయ ఆరోగ్య మిషన్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సంయుక్త ఆధ్వర్యంలో అందజేసే కాయకల్ప అవార్డు తిరుమలా యపాలెం వైద్య విధాన పరిషత్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పి హెచ్ సి) కు దక్కింది. ఉత్తమ వైద్య సేవలతో పాటు సూచి శుభ్రతలో ఉత్తమ ప్రమాణాలు పాటించే ప్రభుత్వ ఆసుపత్రులకు ఈ అవార్డును అందజేస్తారు. ప్రభుత్వ ఆసుపత్రులలో స్వచ్ఛత, రోగులకు మెరుగైన సేవలు, వారి అటెండర్లకు అందుతున్న సదుపాయాలు, బయో మెడికల్ వేస్టేజ్ నిర్వహణ, ఇన్ఫెక్షన్స్ సోకకుండా తీసుకుంటున్న జాగ్రత్తలు, పారిశుద్ధ్యం, రికార్డుల నమోదు, ప్రభుత్వ హాస్పిటల్స్ లో సిబ్బంది పనితీరు, మెరుగైన వైద్య సేవలు అనే తదితర అంశాలు పరిగణలోకి తీసుకొని జాతీయ ఆరోగ్య మిషన్ బృందం స్కోరింగ్ ఇస్తుంది. ఈ అంశాల్లో ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం కేంద్రంలో ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి కాయకల్ప అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉందని ముందుముందు ఇంకా మెరుగైన సేవలు అందిస్తూ మండలంలో ప్రైవేటు హాస్పిటల్స్ దీటుగా మా ప్రభుత్వ ఆస్పటల్ ఇంకా మెరుగైన సేవలు అందిస్తుందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా జాతీయ అవార్డు మా తిరుమలా యపాలెం ప్రభుత్వ హాస్పటల్కు దక్కటం చాలా సంతోషంగా ఉందని డాక్టర్ కృపాఉషా శ్రీ తమ సంతోషాన్ని మరియు హర్షం వ్యక్త చేశారు.

# మానవ అక్రమ రవాణా పై అవగాహన కలిగి ఉండాలి

### -ఏ సిడిపిఓ రత్నకుమారి

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



మానవ అక్రమ రవాణాపై ప్రతి ఒక్కరూ పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉన్నప్పుడే అక్రమ రవాణాను నివారించడం సాధ్యమవుతుందని ఏసిడిపిఓ రత్నకుమారి వ్యాఖ్యానించారు స్కోప్ ఆర్డి మై ఛాయిసెస్ ఫౌండేషన్ మరియు పోలీస్ మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం ఆధ్వర్యంలో స్థానిక చెన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అనేది నానాటికి పెరిగిపోతుందని ముఖ్యంగా మహిళలు యువతులు బాలల ను లక్ష్యంగా చేసుకొని అక్రమ రవాణా చేస్తున్నారన్నారు.ఇది ప్రపంచంలోనే అతిపెద్ద మూడవ క్రమబద్ధమైన నేరంగా అభివర్ణించబడిందని అన్నారు. కావున బాలలందరూ అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండి అనుమానస్పదమైన వ్యక్తులు ఎవరైనా సంప్రదిస్తే తక్షణమే తల్లిదండ్రులకు లేదా ఉపాధ్యాయులకు లేదా స్థానిక అధికారులకు ఫిర్యాదు చేయాలని తెలిపారు. కిశోర బాలికలు మంచి స్పర్శ చెడుస్పర్శ పై అవగాహన కలిగి ఉండాలని లైంగిక నేరాలకు గురికాకుండా సురక్షితంగా ఉంటూ చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆకాంక్షించారు.బాల్య వివాహ నిర్మూలనకు గ్రామస్తులందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. అనంతరం ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీకుమారి మాట్లాడుతూ... అంతర్జాలాన్ని బాలలు వినియోగించడం తప్పనిసరి అయిందని కానీ మంచి కోసం బాలల అభ్యున్నతి కోసం మాత్రమే వినియోగించాలని సామాజిక మాధ్యమాలను విరివిగా వినియోగించడం వలన జరిగే నష్టాల గురించి వివరించారు.అపరిచిత వ్యక్తులను అంతర్జాలంలో నమ్మవద్దని ఫేస్బుక్ వాట్సాప్ ఇన్స్టాగ్రామ్ లను వీలైనంత తక్కువగా వినియోగిస్తూ విజ్ఞాన సముపార్జనకు మాత్రమే అంతర్జాలాన్ని వినియోగించాలని హెచ్చరించారు.పోలీస్ కానిస్టేబుల్ చరణ్ సింగ్ మాట్లాడుతూ...మత్తు పదార్థాలకు మాదకద్రవ్యాలకు బాలలు దూరంగా ఉండాలని తెలిసి తెలియని వయసులో వాటికి బానిసలు అయితే జీవితం అంధకారమవుతుందని హెచ్చరించారు.మత్తు పదార్థాలను కొనడం అమ్మడం వినియోగించడం నేరమని సమాచారం ఏదైనా ఉంటే వెంటనే డయల్ 100 కు ఫోన్ చేసి తెలపాలని గ్రామాన్ని సురక్షితంగా ఉంచడానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.మానవ అక్రమ రవాణాకు మత్తు పదార్థాలు వినియోగం కూడా ఒక కారణం అవుతుందని కావున అపరిచిత వ్యక్తులు ఏదైనా ఇస్తే తీసుకోవద్దని హెచ్చరించారు. అంతర్జాల మోసాల పట్ల అప్రమత్తంగా ఉంటూ ఫిర్యాదు చేయాలంటే 1930 నెంబర్ కు ఫోన్ చేసి తెలపాలన్నారు.స్కోప్ ఆర్డి కోఆర్డినేటర్ ఇ లక్ష్మీ సుజాత మాట్లాడుతూ... మైచైసెస్ ఫౌండేషన్ మరియు పోలీసు శాఖ సంయుక్త ఆధ్వర్యంలో సురక్షిత గ్రామ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని గ్రామంలో ఉన్న ప్రతి ఒక్కరూ కూడా అక్రమ రవాణాపై అవగాహన కలిగి ఉండాలని ఎవరూ కూడా అక్రమ రవాణాకు గురికాకూడదనే ఉద్దేశం తో నిరంతరం క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.సమస్య ఏదైనా ఉంటే వెంటనే 18004198588 అన్న నంబర్ కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని కోరారు ఈ కార్యక్రమంలో ఈ లక్ష్మీ సుజాత,పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు వాణిశ్రీ,మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం బాధ్యులు ఉదయభాస్కర్, ఐసిడిఎస్ ఎ సి డి పి ఓ రత్నకుమారి,సూపర్వైజర్ లక్ష్మీ కుమారి కానిస్టేబుల్స్ చరణ్ సింగ్,అంగన్వాడీ టీచర్ ఈశ్వరమ్మ,ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్ అందజేత...



ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :ఖమ్మం రూరల్

మాజీ ఎమ్మెల్సీ ఆలుగుబెల్లి నర్సిరెడ్డి సిఫారసు ద్వారా మండలంలోని ఎం.వెంకటా యపాలెం గ్రామానికి చెందిన భూమా రామారావుకు మంజూరైన 49 వేల రూపాయల చెక్ ను సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు నంద్ర ప్రసాద్ శుక్రవారం లబ్ధిదారుడికి అందజేశారు.ఈ సందర్భంగా నంద్ర ప్రసాద్ మాట్లాడారు.మాజీ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ద్వారా ఖమ్మం రూరల్ మండలంలో,జిల్లాలో కోట్ల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరిగిందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .ఈ కార్యక్రమంలో సీపీఎం సీనియర్ నాయకులు యండ్లపల్లి వెంకటరామయ్య,మండల నాయకులు చావా నాగేశ్వరరావు,శాఖ కార్యదర్శి జక్కంపూడి నాగేశ్వరరావు,నాయకులు తేనె సూరిబాబు, రామగిరి నాగరాజు,మునిగంటి వెంకటేశ్వర్లు,తేనే రామనాథం,దిండు సంగయ్య తదితరులు పాల్గొన్నారు.

# మాజీ కేంద్రమంత్రి, రాజ్యసభ సభ్యురాలు రేణుక చౌదరికి కోర్టులో ఊరట...

### -ఎంపీ రేణుకా చౌదరి పై నమోదైన ఎస్సీ ఎస్టీ కేసు కొట్టివేత ..

ఖమ్మం లీగల్ , సూర్య మేజర్ న్యూస్



2014 సంవత్సరంలో భూక్య రాంజీ సతీమణి కళావతి తనకు వైరా ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తాననీ మోసం చేశారని ఆరోపిస్తూ.. ప్రవేట్ కంప్లైంట్ ద్వారా న్యాయస్థానాన్ని ఆశ్రయించారు .. ఆ కేసు పై ఖమ్మం జిల్లా కోర్టులోని ఎస్సీ ,ఎస్టీ న్యాయస్థానం సాక్షులను విచారించి నేరం రుజువు కాకపోవడంతో శుక్రవారం కేసును కొట్టివేస్తూ న్యాయమూర్తి తీర్పు చెప్పారు. .. రేణుక చౌదరి తరపున సీనియర్ న్యాయవాదులు ఎం. నిరంజన్ రెడ్డి, మద్ది శ్రీనివాస్ రెడ్డి వ్యవహరించారు... జిల్లా కోర్టు వద్దనుండి భారీ ర్యాలీతో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం చేరుకున్న రేణుక చౌదరి... ఘనంగా స్వాగతం పలికిన ఆమె అనుచర గణం...

# నేడు విద్యుత్ కు అంతరాయం



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

మండలం లో విద్యుత్ సరఫరా కు శనివారం అంతరాయం కలుగుతుందని నేలకొండపల్లి విద్యుత్ శాఖ ఏఈ కె.రామారావు పేర్కొన్నారు.శుక్రవారం తన చాంబర్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ...మండలం లోని కొత్తకొత్తూరు సబ్ స్టేషన్ లో మరమ్మతులు, మరియు చెట్ల కొమ్మలు తొలిగించేందుకు విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నట్లు తెలిపారు.నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, తిరుమలాపురం,పాత కొత్తూరు,పైనంపల్లి, బోదులబండ, రామచంద్రాపురం, అనంతనగర్,కోరట్లగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరా ను నిలిపివేయనున్నట్లు తెలిపారు.ఉదయం 9 గంటల నుంచి, మధ్యాహ్నం 1 గంట వరకు అంతరాయం కలుగుతుందని పేర్కొన్నారు. కావునా వినియోగదారులు సిబ్బందికి -సహకరించాలని కోరారు.

# అస్తవ్యస్తంగా చేగొమ్మ గ్రామం......

### -పట్టించుకోని పంచాయతీ కార్యదర్శి.....
### -ఇబ్బంది పడుతున్న గ్రామ ప్రజలు.........
### -సిపిఎం గ్రామ కార్యదర్శి ఉన్నం హరినాథ్ బాబు...



కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...

మండలంలోని చేగొమ్మ గ్రామం సమస్యల వలయంలో చిక్కుకొందని దీని ద్వారా గ్రామ ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గ్రామంలో ఏ రాజకీయ పార్టీ కూడా స్పందించకుండా మాకేంటి అన్న చందంగా వ్యవహరిస్తున్నారని సిపిఎం గ్రామ కార్యదర్శి ఉన్నం హరినాథ బాబు శుక్రవారం పత్రికా ప్రకటనలో విమర్శించారు.గ్రామ పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు మాత్రం స్థానికంగా నిధులు లేవనే పేరుతో ఉత్సవ విగ్రహంగా రావడం,వెళ్లడం తప్పితే ఏ ప్రజా సమస్యలను పరిష్కరించిన దాఖలాలు లేనే లేవని ఆగ్రహించారు .గ్రామంలో వేలాది రూ. వెచ్చించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేశారని, అవి పని చేయక చాలా కాలం అయిందని అన్నారు. గ్రామంలో చిల్లర దొంగతనాలు చాలానే జరుగుతున్నాయని,ఇప్పుడు ఏకంగా పీర్ల సావిడిలో ఉన్న పీర్లు ఎవరో గుర్తు తెలియని దొంగలు ఎత్తుకెళ్లారని,దేవాలయంలో గుడి గంటలు కూడా మాయామయ్యాయని ఆవేదన చెందారు.ఈ విషయంపై అనేక మంది గ్రామస్థులు గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకొని వెళ్లినా ఏ మాత్రం ఫలితం లేకుండా పోయిందని, కొద్ది మంది గ్రామస్థులు స్థానిక వాట్సాప్ గ్రూపులో ఈ విషయాన్నీ ప్రస్తావిస్తే నిధులు లేవని, సీసీ కెమెరా రిపేర్లకు 50 వేలకు పైగా ఖర్చు అవుతాయని, మీరు ఇస్తారా...? అంటూ తన స్థాయిని కూడా మరిచిపోయి గ్రామ పంచాయితీలో పని చేస్తున్న సామాన్య సిబ్బంది వారు ప్రశ్నలు సంధించడం గమనార్హమని పేర్కొన్నారు. అనేక రోజుల తరబడి మంచి నీటి సరఫరా కావడం లేదని,ఒక వేళ అడపాదడప సరఫరా చేసిన నాలుగు బిందెలకు మించి రాని పరిస్థితి ఉందని,పారిశుధ్య సమస్య గ్రామంలో ఉందని ప్రజలు తీవ్రంగా ఆరోపిస్తున్నారు.చెత్త సేకరణ కోసం ట్రాక్టర్ వీధుల్లో తిప్పడం ఎప్పుడో బంద్ అయిందని ప్రజలు వాపోతున్నారు.అదే విధంగా అనేక వీధులలో విద్యుత్ దీపాలు వెలగడం లేదన్నారు.పంచాయితీ సిబ్బంది కూడా నిధులు లేమి సాకు చూపెట్టి విధులలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ప్రజలు చర్చించుకొంటు న్నట్లు చెప్పారు.చావుకు, పెండ్లికి ఒకటే మంత్రం అన్నట్టుగా అన్నింటికీ నిధులు లేవు, మేము ఏమి చేయలేమని నిర్లక్ష్యంగా సమాధా నం ఇస్తున్నారని,విధులు నిర్వహించేందుకు గ్రామంలో పారిశుధ్య కార్మికులు ఉన్నారనే సంగతే గ్రామస్థులు మరిచి పోయినట్లుందని ఎద్దేవా చేశారు.గత మార్చి నెల నుండి సర్పంచ్ లేక పోవడం,ప్రత్యేక అధికారి, గ్రామపంచాయతీ కార్యదర్శి చేతుల్లో స్థానిక పరిపాలన సాగడం, పైగా నిధులలో కోత పడటంతో కార్యదర్శి కి కలిసి వచ్చిన అవకాశంగా ప్రజలు భావిస్తున్నారని పేర్కొన్నారు.గ్రామ పంచా యతీ ప్రత్యేక అధికారి ఎక్కడ ఉంటారో తెలియని పరిస్థితి నెలకొందని ,ఇప్పటికైనా చేగొమ్మ గ్రామంలో ప్రజా సమస్యలు గుర్తించి, వాటిని పరిష్కరించి, కనీస అవసరాలు తీర్చాలని గ్రామస్థులు కోరుతున్నారు.

# మూడు బంగారు పతకాలు సాధించిన గారపాటి సూర్య

### -గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి
### -మాజీ ఎంపీ నామ



ఖమ్మం (సూర్య మేజర్ న్యూస్):

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం మందలపల్లి గ్రామానికి చెందిన మాజీ ఉప సర్పంచ్, మాజీ దిశా కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ (సూర్య) విద్యారంగంలో అరుదైన ఘనత సాధించారు. 2020 సంవత్సరానికి గాను కాకతీయ యూనివర్సిటీలో టాపర్‌గా నిలిచిన సూర్య, ఇటీవల జరిగిన కాకతీయ యూనివర్సిటీ స్నాతకోత్సవంలో మూడు బంగారు పతకాలను గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ సందర్భంగా శుక్రవారం నాడు హైదరాబాద్ లో బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావును తన కార్యాలయంలో గారపాటి సూర్య మర్యాదపూర్వకంగా కలిశారు. సూర్య సాధించిన విజయం ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజలకు గర్వకారణమని, చదువు ద్వారా యువత ఎంత ఉన్నత స్థాయికి చేరగలరో సూర్య సాధించిన విజయం మంచి ఉదాహరణ అని ప్రశంసించారు. గారపాటి సూర్య చదువుల్లో ఘనాపాటి అని పేర్కొంటూ మూడు బంగారు పతకాలను నామ తన చేతుల మీదుగా మరోసారి సూర్య మెడలో వేసి, అభినందన పత్రం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. చదువుతో పాటు సేవా దృక్పథం కలిగి ఉన్న యువకుడిగా సూర్యను అభివర్ణించారు. సూర్య విద్యార్హతలు విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయి అన్నారు. తన లాగే ఓ సామాన్య రైతు కుటుంబం నుండి వచ్చిన సూర్య చిన్న వయసులోనే గ్రామ స్థాయిలో నాయకత్వ బాధ్యతలు చేపట్టి, ఉప సర్పంచ్‌గా ప్రజలకు సేవలు అందించటం తో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాలుపంచుకున్నారని, గతంలో పదిహేడవ లోక్ సభ లో ఎంపీ గా ఉన్నప్పుడు సూర్య దిశా కమిటీ సభ్యునిగా మందలపల్లి గ్రామాభివృద్ధికి కృషి చేశారని గుర్తు చేసుకున్నారు. గారపాటి సూర్య విద్యపై ఉన్న శ్రద్ధ, క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసంతోనే ఈ స్థాయికి ఎదగగలిగారని నామ అన్నారు. తన విద్యను సమాజానికి ఉపయోగపడేలా మలచుకోవాలని ఆశయంతో ముందుకు సాగుతున్న సూర్య ఇప్పటికే పోస్ట్ గ్రాడ్యుయేట్ డిగ్రీలు కంప్యూటర్స్ లో రెండు, ఎలక్ట్రానిక్స్, న్యాయశాస్త్రం లో ఒక్కోటి చొప్పున నాలుగు డిగ్రీలు పూర్తిచేసి ప్రస్తుతం న్యాయశాస్త్రంలో డాక్టరేట్ చేయడం కోసం పరిశోధనలు కొనసాగిస్తున్నారని నామకు తెలిపారు. నామ మాట్లాడుతూ...ఈవిధంగా గ్రామీణ ప్రాంతం నుండి వచ్చిన యువత విద్య, ఆత్మవిశ్వాసం, పట్టుదలతో ఈస్థాయికి ఎదగడం అందరికి ప్రేరణనిచ్చే విషయం అని నామ అన్నారు. ఉమ్మడి జిల్లాలో యువతకు సూర్య ఒక మార్గదర్శకంగా నిలవాలన్నారు. సూర్య మాట్లాడుతూ... తనకి ఈ గుర్తింపు కేవలం తన వ్యక్తిగత శ్రమ వల్ల మాత్రమే కాదు, తన కుటుంబం, ఉపాధ్యాయులు, గ్రామ ప్రజల మద్దత తో సాధ్యమైందన్నారు. తనకి మార్గదర్శకుడిగా ఉన్న నామ గారితో భవిష్యత్ లో సేవా కార్యక్రమాల్లో భాగస్వామిగా ఉండాలనుకుంటున్నాను అని చెప్పారు. గారపాటి సూర్య ఇప్పటికే అనేక సంక్షేమ కార్యక్రమాల్లో పాల్గొంటూ విద్యతో పాటు తన సేవా దృక్పథాన్ని కొనసాగిస్తున్నారు. ఫీడ్ ద నీడ్ స్వచ్ఛంద సంస్థ ద్వారా ఎందరో అభాగ్యులకు అండగా నిలుస్తూ వారి ఆకలి తీరుస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో పుట్టిన చదువు ద్వారా సుదూర గమ్యాలను చేరగలమన్న సందేశాన్ని సూర్య విజయగాథ అందిస్తున్నది, నామ ఆశీస్సులతో సూర్య మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని అందరూ ఆకాంక్షిస్తున్నారు.

# డ్రైవర్లు రూల్స్ అతిక్రమించి నడిస్తే కఠిన చర్యలు తప్పవు

### - సబ్ ఇన్స్పెక్టర్.పి.సంతోష్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్-మండల పరిధిలోని ట్రాక్టర్ డ్రైవర్లు,ఆటో డ్రైవర్లు రోడ్లపై వెళ్తున్న సమయంలో స్పీకర్లు సౌండ్ పెట్టుకొని వెళ్ళటం మంచిది కాదని, వెళితే కఠిన చర్యలు తప్పవు అని సబ్ ఇన్స్పెక్టర్.పి.సంతోష్ వెల్లడించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...స్పీకర్ల సౌండ్ ఎక్కువగా పెట్టి అధిక వేగంగా వెళ్లడం వలన ఇతరులకు అసౌకర్యం కలుగుతుంది అన్నారు.దానివల్ల యాక్సిడెంట్ జరిగే ప్రమాదం ఎక్కువ ఉన్నందున ప్రతి ఒక్కరూ బాధ్యతగా రోడ్లపై స్పీకర్లు పెట్టుకోకుండా ఇతరులకు ఇబ్బంది కలగకుండా వెళ్లాలని సూచించారు. ట్రాక్టర్స్ కి ఐరన్ వీల్స్ పెట్టి రోడ్లపై పోవడం వల్ల రోడ్లు డామేజ్ అయి ప్రభుత్వం ఏర్పాటు చేసిన రోడ్లకు నష్టం కలుగుతుంది అని తెలియజేశారు.కావున ట్రాక్టర్ కి ఐరన్ వీల్స్ పెట్టి నడప రాదని తెలిపారు. స్పీకర్లలో అధిక సౌండ్ పెట్టి వేగంగా పోయే టాక్టర్,ఆటో డ్రైవర్లపై చట్టరీత్య చర్య తీసుకోవడం జరుగుతుందని తెలియజేశారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రభుత్వం కల్పించడం చాలా సంతోషం

### -రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్

బీసీలకు కాంగ్రెస్ ప్రభుత్వం తోనే న్యాయం జరుగుతుందని రాష్ట్ర యువజన కాంగ్రెస్ కార్యదర్శి జెర్రిపోతుల అంజని వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. .కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం పట్ల బీసీల్లో ఉన్న అన్ని కులాలకు ప్రాతినిధ్యం కల్పించినట్టు ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం తీసుకున్న నిర్ణయానికి బీసీలకు మేలు జరుగుతుందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ అమలుపట్ల సంతోషం వ్యక్తం చేశారు. అన్ని కులాల ప్రజలను ప్రభుత్వం గుర్తించి సేవలు అందిస్తుందని తెలియజేశారు.

# వృద్ధులు వితంతువులు వికలాంగుల తరపున మరో యుద్ధానికి సిద్ధమవుతున్న మందకృష్ణ మాదిగ

### -జూలై 13న దివ్యాంగుల మహాగర్జన
### -వికలాంగుల పెన్షన్ 6000 లకు పెంచాలి వృద్ధులు వితంతువులకు 4000/- పెంచాలని ఎమ్మార్పీఎస్ డిమాండ్



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా తిరుమలయపాలెం మండల పరిధి లోని గ్రామంలో వృద్ధులు,వి తంతువులు, వికలాంగులు, ఒంటరిమహిళల తో, తిరుమల పాలెం ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గోవింద సురేష్ మాదిగ. మండల ఇన్చార్జ్ చింతరాల నాగభూషణం మాదిగ. వి హెచ్ పి ఎస్ మండల ఇంచార్జ్ అజ్మీరా భారతి . షేక్ సైదాబీ, అనపర్తి. బాలయ్య, భయ్యా ఎల్లయ్య, తిరుమలయపాలెం మండల పరిధిలోని బీరోలు, బచ్చోడు, జూపెడ, కాకరవాయి,సోలిపురం, పైనంపల్లి, హోల్ తండా, రాజారం,హస్నాబాద్, మేడిద పల్లి, సుబ్లేడు, మాదిరిపురం, బోడియ తండా, ఇస్లావత్ తండా,మేకల తండా,కుక్కల తండా, గ్రామాలలో అందులో మితంగా వికలాంగులతో మాట్లాడుతూకాంగ్రెస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ ప్రకారం దివ్యాంగుల పెన్షన్ రూ. 6 వేలు, ఆసరా పెన్షన్ రూ.4 వేలు, తీవ్ర వైకల్యం గల వారికి రూ. 15 వేలు ఇవ్వాలని రేవంత్ సర్కార్ పింఛన్లు పెంచుతామని మాట తప్పింది పింఛన్ల పెంపు మరో పోరాటానికి సిద్ధం కావాలి అన్నారు. ఈనెల 13న ఆదివారం మందకృష్ణ మాదిగ వికలాంగుల తరపున పోరాటం చేయడానికి ఖమ్మం వస్తున్నారు కావున వృద్ధులు, వితంతులు,వికలాంగులు, ఒంటరి మహిళలు,అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని అన్నారు.

# పార్టీ ఇన్చార్జిని కలిసిన మంత్రి తుమ్మల



సూర్య ప్రతినిధి ఖమ్మం

ఖమ్మం నగరం లోని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో అఖిలభారత కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానిత సభ్యులు, ఏఐసిసి కార్యదర్శి,ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇన్చార్జి చల్లా వంశీ చందర్ రెడ్డి ని శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిసిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్న ముఖ్య నాయకులు

# సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ఎస్‌బిఐ మేనేజర్ బంగారయ్య**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – పాల్వంచ స్టేట్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో కేటీపీస్ విద్యుత్ కళాభారతి మైదానంలో వాకర్స్ కి సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం శాస్త్రీ రోడ్ బ్రాంచ్ కిన్నెరసాని బ్రాంచ్ సిల్ క్యాంపస్ బ్రాంచ్ మేనేజర్లు బంగారయ్య, బావ్ సింగ్, వెంకటరెడ్డి, యఫ్.ఓ నాగేంద్ర బాబు, అశోక్, పెపోయింట్ కిషోర్, వెంకటేష్, నిఖిల్, పాటిబండ్ల అభినవ్, గణేష్, ఆర్.బి.ఓ అధికారులు, బ్యాంకు సిబ్బంది, వాకర్స్ పాల్గొన్నారు.

# ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి కాయకల్ప కమౌండేషన్ అవార్డు

**హర్షం వ్యక్తం చేసిన పట్టణ ప్రజలు**





**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)** – భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోనే క్రమశిక్షణ కలిగిన ఆసుపత్రిగా అధికారుల దృష్టిలో ఉన్న ఇల్లందు ప్రభుత్వ ఆసుపత్రికి 2024...25 సంవత్సరములకు గాను కాయకల్ప కమౌండేషన్ అవార్డు లభించింది. అసెస్మెంట్ కి వెళ్లిన కూడా మొదటిసారికే క్వాలిఫై అవడం చాలా అరుదైన విషయం. సహజంగా ఉన్నత ప్రమాణాలు, సేవలు, తగినంత సిబ్బంది, నూతన ఆసుపత్రి భవంతి ఉన్నవారికే సహజంగా ఈ అవార్డు వస్తుంది కానీ పూర్తి స్థాయిలో ఆసుపత్రి భవంతి సిబ్బంది లేనప్పటికీ ఉన్న సిబ్బంది బాగా కష్టపడి కాయకల్ప పరీక్ష ఎదుర్కొని విజయవంతం చేశారు. ఇల్లందు శాసనసభ్యులుకోరం కనకయ్య ,జిల్లా కలెక్టర్ జితేశ్ పాటిల్ సహకారం, డిసిహెచ్ ప్రత్యేక శ్రద్ధ , ఆసుపత్రి సూపరింటెండెంట్ హర్ష, ఆర్ ఎం ఓ రామ్ నివాస్ నాయక్ ఆధ్వర్యం లో ఇల్లందు ఆసుపత్రి చరిత్రలో మొట్టమొదటి అవార్డు రావడం పట్ల ఆసుపత్రి సిబ్బంది హర్షం వ్యక్తంచేశారు.ఇందుకుగాను ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు కమెండేషన్ పద్ధతిలో రూ 1లక్ష ప్రైజ్ మనీ దక్కింది.భద్రాద్రి కొత్తగూడెం లోని ఇల్లందు ఏరియా హాస్పిటల్ కు మొట్టమొదటిసారిగా ఇది దక్కినందుకు జిల్లా కలెక్టర్ , డి సి హెచ్ ఎస్ ఇల్లందు గవర్నమెంట్ హాస్పిటల్ సిబ్బందికి అభినందనలు తెలియజేశారు.

# మెగా ఆధార్ క్యాంపు ద్వారా 3,700కి పైగా ఆధార్ సమస్యలకు పరిష్కారం

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



**కొత్తగూడెం కలెక్టరేట్,సూర్య (మేజర్ న్యూస్)** – జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన మూడు రోజుల మెగా ఆధార్ క్యాంపులు ప్రజల నుండి విశేష స్పందనను పొందాయని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఒకప్రకటన లో తెలిపారు. మూడు రోజులపాటు జరిగిన ఈ మెగా క్యాంపు ద్వారా వేలాది మంది పౌరులు తమ ఆధార్ సంబంధిత సమస్యలను పరిష్కరించుకున్నారు అన్నారు. మూడు రోజులు పాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపు ద్వారా మొత్తం కొత్త నమోదులు489, వయోవృద్ధుల సేవలు 45, వికలాంగుల నమోదు12, ట్రాన్స్జెండర్ నమోదు1, బయోమెట్రిక్, ఇతర అప్డేట్లు 602, జనన తేదీ సవరణ లు 5, ఆధార్ రద్దు కేసులు 2, సాధారణ ఎంక్వయిరీలు సుమారు 50, మొత్తం 3,772 సమస్యలను పరిష్కరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మూడు రోజులపాటు నిర్వహించిన ఈ మెగా ఆధార్ క్యాంపకు పదివేలకు పైగా ప్రజలు వచ్చారని ఆయన తెలిపారు.వారిలో సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వారికి, ధ్రువీకరణ పత్రాలు తీసుకొని మీసేవ కేంద్రాల ద్వారా ఆధార్ నవీకరణ చేసుకోవాలని సూచించారు. చాలా రోజులుగా పరిష్కారానికి నోచుకోని ఎన్నో ఆధార్ సమస్యలను ఈ ఆధార్ కేంద్రం ద్వారా పరిష్కరించబడ్డాయని తెలిపారు.ఈ కార్యాక్రమం ద్వారా ప్రజలకు నేరుగా సేవలు అందించడం ద్వారా వారి సమస్యలు తక్షణమే పరిష్కరమయ్యాయి అన్నారు. మండలాల వారీగా నిర్వహించే మెగా ఆధార్ క్యాంపులను సద్వినియోగం చేసుకొని ఆధార సంబంధిత సమస్యలను పరిష్కరించుకోవాలని కలెక్టర్ ప్రజలను కోరారు. నీ మెగా ఆధార్ క్యాంపును విజయవంతంగా నిర్వహించడానికి సహకరించిన రాష్ట్ర యుఐడిఐ బృందం, ఈ డిస్టిక్ మేనేజర్ సైదేశ్వరరావు, రెవెన్యూ సిబ్బంది,ఐటీ సిబ్బందిని కలెక్టర్ అభినందించారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించడం చరిత్రాత్మకం

**రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల**

**పాల్వంచలో కొత్వాల నాయకత్వంలో సంబరాలు**



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)** – తెలంగాణ రాష్ట్రంలోని వెనుకబడిన వర్గాలకు 42 శాతం రిజర్వేషన్ లు అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించడం చరిత్రాత్మకం అని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో బీసీ రిజర్వేషన్ ల అమలుకు ఆర్డినెన్స్ తీసుకురావాలని నిర్ణయించడాన్ని హర్షిస్తూ పాల్వంచ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సంబురాలు జరిపారు. శుక్రవారం పాల్వంచ పట్టణ పరిధి అయ్యప్ప నగర్ లోని రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో కృతజ్ఞతా కార్యక్రమాలు నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, రెవిన్యూ గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, బిసి రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ల ఫ్లెక్సీ లకు పాలాభిషేకం చేశారు. స్వీట్లు పంచిపెట్టారు బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ జూడో యాత్ర సందర్భంగా బీసీలకు రిజర్వేషన్ కల్పించిన తర్వాతే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపుతామని హామీ ఇచ్చారని, దాని ప్రకారమే ప్రభుత్వం ఆర్డినెన్స్ తేనున్నదన్నారు. బీసీ డిక్లరేషన్ లో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన బీసీ రిజర్వేషన్ ప్రక్రియను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని కొత్వాల అన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలు కాంగ్రెస్ పార్టీని ప్రోత్సహించాలని గెలిపించాలని కొత్వాల కోరారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న గౌడ్, ఆర్టిఏ మెంబర్ బాదర్ల జోషి కుమార్, సొసైటీ డైరెక్టర్లు కనగాల నారాయణరావు, చౌగాని పాపారావు, కాంగ్రెస్ నాయకులు మహిపతి రామలింగం, ఎస్ వి ఆర్ కె ఆచార్యులు, కాపర్తి వెంకటాచారి, బాలు నాయక్, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, జమ్ముల రాజశేఖర్, వాసు మల్ల సుందర్రావు, షేక్ చాంద్ పాషా, డిష్ నాగేశ్వరరావు, గంధం నరసింహారావు, సాంబయ్య, మాలోత్ కోటి నాయక్, మస్నా శ్రీనివాసరావు, ఎస్ కే భాష, కటుకూరి శేఖర్, కొత్తపల్లి రవి, మురారి, పద్మ, కామాచారి, బానోతు బాలాజీ నాయక్, దారా చిరంజీవి, పాకలపాటి రోశయ్య చౌదరి, పి వెంకటేశ్వర్లు,భూక్యా ప్రసాద్, బానోతు కుమార్, మాలోత్ రాంబాబు,తదితరులు పాల్గొన్నారు.

# మునగ సాగుతో అధిక ఆదాయం..

**జిల్లా పరిషత్ సీఈఓ నాగలక్ష్మి**





**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – రైతులు మునగ సాగు చేయడం వలన అధిక ఆదాయం పొందవచ్చు అని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి నాగలక్ష్మి అన్నారు. శుక్రవారం ఆమె మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి, అభివృద్ధి పనులకు భూమి పూజ చేశారు. మండల కేంద్రంలోని శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణంలో కమ్యూనిటీ శానిటరీ కాంప్లెక్స్ నిర్మాణ పనులు, మర్రి గూడెం, అబ్బుగూడెం గ్రామపంచాయతీలో డ్రైన్ అండ్ స్పోకెన్ పనులు ప్రారంభ భూమి పూజ చేశారు. మర్రిగూడెం పంచాయతీలోని రామకృష్ణ పురాన్ని సందర్శించి గ్రామంలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పనులు పూర్తి చేసుకొని బిల్లులు పొందాలన్నారు. గ్రామంలో ఉపాధి హామీ పథకం ద్వారా సాగుచేసిన మునగను పరిశీలించి రైతు తో మాట్లాడారు. రైతులు మునగ సాగు చేసుకోవాలని, సాగుకు గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా సహకరిస్తున్నామని, అవకాశం ఉన్న ప్రతి రైతు మునగ సాగు చేయాలన్నారు. ఆమె వెంట ఎంపీడీవో కావూరి మహాలక్ష్మి ఎంపీఓ షేక్ షబ్నా, పంచాయతీ కార్యదర్శులు మదర్ ఫాషా, బాలాజీ, గురునాధరావు, ఉపాధి హామీ టెక్నికల్ అసిస్టెంట్లు శ్రీనివాస్, నాగజ్యోతి, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# పేద రైతుల పత్తి మొక్కలను పీకి వేస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్

**ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయాలి**

**సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు**



**పాల్వంచ, సూర్య(మేజర్ న్యూస్)** – పేద రైతుల పత్తి మొక్కలను పీకి వేస్తూ లక్షల రూపాయల నష్టం చేస్తున్న ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ను సస్పెండ్ చేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ(సిపిఐ) పాల్వంచ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచంద్రరావు, మండల నాయకులు నిమ్మల రాంబాబు డిమాండ్ చేశారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం బంద్రుగొండ గ్రామంలో పేద రైతుల పంటచేలలో పత్తి మొక్కలు పీకి వేస్తున్న వైనం పై వారు మాట్లాడుతూ బంద్రుగొండ గ్రామంలో పేద రైతులపై కక్షగట్టిన ఫారెస్ట్ బీట్ ఆఫీసర్. శారద గత 15 రోజుల నుండి కొందరి పేద రైతుల పంటచేలలో పత్తి మొక్కలు పీకి వేస్తూ, ఆపమని అడిగిన రైతులపై కేసులు పెడతానని, జైలుకు పంపిస్తానని బెదిరింపులకు దిగడం,దాడులు చేస్తానని దౌర్జన్యంగా మాట్లాడడం చాలా దారుణమన్నారు. 6గురు రైతుల కు చెందిన 10 ఎకరాల భూమిలో పూతా, కాత దశలో ఉన్న పత్తి మొక్కలను పీకి వేసి,పంట మొత్తం ధ్వంసం చేస్తూ. రైతులను భయప్రాంతులకు గురి చేస్తున్నదని, ఆమె వింత తీరు పై ఉన్నత అధికారులకు తెలియజేయగా.ఉన్నతాధికారులు రైతుల జోలికి వెళ్లొద్దని ,పత్తి మొక్కలు పీక వద్దని పలుమార్లు మందలించినా వినకుండా కొందరి రాజకీయ నాయకుల అండదండలతో ఇష్టాను రీతిగా వ్యవహరిస్తున్నదన్నారు. బంద్రుగొండ గ్రామంలోని పేద రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతూ, లక్షల రూపాయల పంట నష్టపోతున్నారని తక్షణమే దంతేలబోర బీట్ ఆఫీసర్.శారద పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకొని నష్టపోయిన పేద రైతులకు బీట్ ఆఫీసర్ ద్వారా నష్టపరిహారం చెల్లించేలా చర్యలు చేపట్టి, వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.

# కరెంటు కోసం రైతుల ఆవేదన



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్)**– మండలంలోని తాటి గూడెం గ్రామంలోని రైతులకు సంబంధించి కరెంటు త్రీఫేస్ లైన్ తీగలు గత సంవత్సరం నుండి కరెంటు వాళ్లకు చెప్తున్నా పట్టించు కోవడం లేదని ప్రజలు వ్యక్తం చేస్తున్నారు. ఈ ట్రాన్స్ఫారం త్రీఫేస్ తీగలు గత 1996 లో కరెంటు వచ్చిన సంవత్సరం వేసిన త్రీఫేస్ లైన్ ఇప్పటివరకు ప్రతి సంవత్సరం చిన్న గాలి దుమ్ము వచ్చిన ఈతిగా ఆ తీగ తగిలి ట్రాన్స్ఫారం ఫేసులు తెగిపోతున్నాయి. దీన్ని మీద ఉన్న రైతులు చానా ఇబ్బంది పడిపోతున్నారు. ఐదు అడుగుల మనిషి కరెక్ట్ గా చేయి లేపితే తగులుతున్నది. దీన్ని గత సంవత్సరం నుండి కరెంటు వాళ్లకు చెప్తున్నా పట్టించుకోవట్లేదు. ఏప్రిల్ నుండి కరెంటు వాళ్లకు కంప్లైంట్ పెడుతూనే ఉన్నా ఇంతవరకు పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు వచ్చి మీరు కంప్లైంట్ పెట్టు అని చెప్తున్నారు. ఇప్పుడు నాట్లు వేసే టైం వచ్చింది రైతులు బాగా ఇబ్బంది పడుతున్నారు. కరెంటు ఇప్పటికైనా అధికారులు తక్షణమే స్పందించి రైతులకు తగు న్యాయం చేయవలసిందిగా గ్రామ రైతులు కోరుచున్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**డాక్టర్ వెంకటేశ్వరరావు**

**పెద్ద హరిజనవాడలో వైద్య శిబిరం ఏర్పాటు**





**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని పెద్ద హరిజనవాడ గ్రామంలో శుక్రవారం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులు డాక్టర్ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసారు.గ్రామంలో వైద్య సిబ్బందితో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో గ్రామంలో జలుబు,దగ్గు,ఒళ్ళు నొప్పులు, జ్వరాలతో బాధపడుతున్న వారిని గుర్తించి పరీక్షించారు. వైద్య శిబిరంలో 90 మంది రోగులను పరీక్షించి 52 మంది రక్త నమూనాలను సేకరించారు.అనంతరం మండల వైద్యాధికారి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వర్షాకాలం సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఇళ్ల చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వర్షాల కారణంగా నీరు కలుషితమై సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందని, ప్రతి ఒక్కరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల పరిశుభ్రతను పాటించాలని తెలిపారు. షుగర్, రక్త పోటుతో బాధపడుతున్న వారిని పరీక్షించి మందులు పంపిణీ చేసారు.ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రామకృష్ణ,హెల్త్ అసిస్టెంట్ కృష్ణ, ఏఎన్ఎం లు తారా, పార్వతి, ఆశా లు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యం కావాలి





**మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య.**

**లక్ష్మీదేవి పల్లి,సూర్య (మేజర్ న్యూస్) –** మండలపరిధిలో శ్రీనగర్ గ్రామపంచాయతీ పరిధిలోని ఇందిరానగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో పాఠశాల ప్రాంగణంలో మొక్కలు నాటి గ్రామస్తులకు మొక్కలు పంపిణీ చేసారు .ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి కృష్ణయ్య మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం ఆధ్వర్యంలో మంచి కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారని అభినందించారు.రానున్న రోజుల్లో ఇదేవిధంగా సేవా కార్యక్రమాల్లో ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు తిరుపతమ్మ, లయన్స్ క్లబ్ ఆఫ్ కొత్తగూడెం కోశాధికారి శ్రీశైలం జయ కుమార్, సీనియర్ లయన్ మెంబర్ కూర శ్రీధర్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# జమాతే ఇస్లామి హింద్ ఆధ్వర్యంలో విద్యా జాగృతి ఉద్యమం





**చదువుతోనే సమాజ సంస్కరణ, అభివృద్ధి సాధ్యం**

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్) –** జ్ఞాన వ్యాప్తి తోనే సమాజం మంచి మానవతా విలువలు పెంపొందించ వచ్చని జమాతే ఇస్లామి హింద్ రుద్రంపూర్ రామవరం అధ్యక్షుడు మాజిద్ రబ్బానీ అన్నారు. పెనగడప పంచాయతీ లోని గౌతం పూర్ ప్రభుత్వ పాఠశాలల్లో చదివి పాఠశాల స్థాయిలో ప్రతిభ కనబరిచిన చరిత శ్రీ , శ్రావ్య , నాగలక్ష్మి అనే ముగ్గురు విద్యార్థినులకు జమాతే ఇస్లామి హింద్ తరుపున సన్మానం చేసారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ కులమతాలకు అతీతంగా ప్రతియేటా విద్యా జాగృతి ఉద్యమం లో భాగంగా పేద విద్యార్థులు చదువుకునేలా ప్రోత్సాహిస్తుందన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివి ఉత్తమ ప్రతిభ కనబర్చిన ముగ్గురికి జమాత్ సభ్యులు అబ్దుల్ బాసిత్ కూతురు సాదియా జ్ఞాపకార్థం మొమెంటోస్, తాటిపల్లి సేవ ట్రస్ట్ సహకారంతో నూతన దుస్తులు అందజేశారు. అనంతరం ప్రధాన ఉపాధ్యాయుడు చంద్రశేఖర్ మాట్లాడుతూ జమాతే ఇస్లామి హింద్ వారు ప్రతి సంవత్సరం పేద విద్యార్థులకు ఏదో ఒక రూపంలో సహాయసహకారాలు అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమాత్ సభ్యులు మౌలానా అంజత్., హమీద్, షబ్బీర్, షమీం, తాజుద్దీన్, షేక్ అబ్దుల్ బాసిత్, మన్నా షహరీష్, టీచర్లు కరీముల్లా, శాంతి శ్రీ, శశికళ,బాలుసార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఐటీసీ, ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సౌజన్యంతో నిరుద్యోగులకు ఉచిత శిక్షణ

**ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు కోరిన జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రాం**



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** జూలూరుపాడు మండల పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకులకు ఐటిసి,ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ సౌజన్యంతో పలు రంగాల్లో ఉచిత శిక్షణ ఇచ్చి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రథమ సంస్థ కోఆర్డినేటర్ వెంకట్రాం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.జిల్లా కోఆర్డినేటర్ వెంకట్రాం మాట్లాడుతూ ఐటీసీ,ప్రథమ ఎడ్యుకేషన్ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లాలోని నిరుద్యోగ యువతీ, యువకులకు ఉచిత వృత్తి విద్యా కోర్సులలో శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పిస్తున్నామన్నారు. వృత్తి విద్యలో ఎలక్ట్రిషన్, బ్యూటీషియన్, నర్సింగ్, హొటల్ మేనేజ్మెంట్, మెకానికల్, డేటా ఎంట్రీ ఆపరేటర్ పలు కోర్సులలో ఉచిత శిక్షణ కల్పిస్తున్నామని తెలిపారు. శిక్షణ సమయంలో ఉచిత భోజనం,హాస్టల్ వసతి కల్పిస్తామని,డ్రెస్ మెటీరియల్స్,స్టడీ మెటీరియల్స్, షూస్, బ్యాగ్స్ లను అందచేయడం జరుగుతుందని తెలిపారు.ఉచిత శిక్షణకు 45 రోజుల కాలవ్యవధి ఉంటుందన్నారు. భద్రాచలం,హైదరాబాదు పట్టణాల్లో శిక్షణా కేంద్రాలు ఉన్నాయని, 18 నుంచి 35 సంవత్సరాల వయసు ఉండి 8నుంచి 10 తరగతులు, ఐటిఐ,డిగ్రీ,డిప్లమా,ఒకేషనల్ కోర్సులు చదువుకున్న అభ్యర్థులు ఈ ఉద్యోగాలకు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తి,అర్హత కలిగిన అభ్యర్థులు తమ జిరాక్స్ పత్రాలతో ప్రథమ సంస్థ జిల్లా కోఆర్డినేటర్ ఎన్ వెంకట్రాం 9177641543 నెంబర్ తో సంప్రదించి తమ దరఖాస్తులను నమోదు చేసుకోవాలని కోరారు.

# పనులు చేసిన ప్రతి ఒక్కరికి కూలి డబ్బులు చెల్లించాలి






**గుండాల, సూర్య (మేజర్ న్యూస్)–** గ్రామీణ ఉపాధి హామీ పనులు చేసిన ప్రతి ఒక్కరికి కూలి డబ్బులు చెల్లించాలని, పనులు జరిగే ప్రదేశాలకు సిబ్బంది వెళ్లాలని అడిషనల్ డీఆర్డీఓ రవి అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో 16వ విడుత ఉపాధిహామి సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ఏడాది కాలంగా నిర్వహించిన ఉపాధి హామీ పనులను సామాజిక తనిఖీ బృందం వివరాలను వెల్లడించారు. అన్ని గ్రామ పంచాయతీలలో నిర్వహించిన గ్రామ సభలలో రిజిస్టర్లలో తప్పులు, మెయింటనెన్స్ లేకపోవడం, కూలీలకు డబ్బులు చెల్లించుటలో, జాప్యం ఏర్పడడం గుర్తించామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఉపాధి హామి పనుల్లో భాగంగా పలువురి నుంచి రూ. 14619లు రికవరీతో పాటు, నిర్లక్ష్యం కారణంగా రూ.11వేలు జరిమాన విధించడం జరిగిందన్నారు. పనులు జరిగే ప్రాంతాలకు వెళ్లి ఎప్పటికప్పుడు మస్టర్లు వేయడం, పనులను పర్యవేక్షించడం, కంప్యూటర్లలో నమోదు చేయడం చేస్తే తప్పులు జరిగే ప్రసక్తి ఉండదని తెలిపారు. అవినీతి పాల్పడినా, అలసత్వం వహించినా వారిపై చర్యలు తప్పవని అన్నారు. చనిపోయిన వారి పేర్లను తొలగించి, కొత్తవారికి జాబ్ కార్డులు జారీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిఓ రమణ, ఎంపీడీవో బాలరాజు, ఏవివో అనూష, ఆర్అర్పీ సుశీల, ఎంపీ ఓ శ్యాంసుందర్ రెడ్డి, ఏపీఓ రవితేజ, పంచాయతీ కార్యదర్శులు, ఉపాధి హామీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెట్రోల్ బంక్ కు వ్యతిరేకంగా చిన్నారులు నిరసన..

**మా తరానికి బస్టాండ్ ను మిగల్చండంటూ ఆవేదన.**




**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో ఆర్టీసీ అధికారులు ప్రైవేటు వ్యక్తులకు పెట్రోల్ బంక్ నిర్మాణానికి లీజుకు ఇవ్వడంతో పెట్రోల్ బంకు నిర్మాణానికి వ్యతిరేకంగా గత 11 రోజులుగా స్థానిక యువకులు పలు కుల సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థలు, రాజకీయ నాయకులు, రిలే నిరాహార దీక్ష చేపడుతున్న విషయం తెలిసిందే. కాగా శుక్రవారం వినూత్న రీతిలో స్థానిక చిన్నారులు తమ కుటుంబ సభ్యుల తో పాటు దీక్ష చేపడుతున్న టెంట్ లో కూర్చొని వారి నిరసన వ్యక్తం చేశారు. మండల కేంద్రంలోని ప్రయాణికుల సౌకర్యం కోసం నిర్మాణం చేపట్టిన బస్టాండ్ లో పెట్రోల్ బంక్ నిర్మాణం చేపట్టడతున్న నేపథ్యంలో గ్రామ ప్రజలే కాకుండా గ్రామంలోని చిన్నారులు సైతం మా తరానికి బస్టాండ్ ను మిగల్చండి అంటూ అధికారులను కోరుతూ నిరసన వ్యక్తం చేస్తున్న తీరు పలువురికి కంటతడి ని పెట్టించింది. నిస్వార్థంగా, స్వచ్ఛందంగా గ్రామ యువకులు ప్రజలు చేపడుతున్న దీక్షల్లో ఎవరికి వారే స్వచ్ఛందంగా బస్టాండ్ లో పెట్రోల్ బంకు నిర్మాణం చేపట్టడం అమానుషం అని పెట్రోల్ బంక్ నిర్మాణం ఆపివేయాలని గళం విప్పుతున్న సంబంధిత అధికారులు పట్టి పట్టనట్లు వ్యవహరించడం పట్ల రోజు రోజుకి స్థానిక ప్రజలలో ఆగ్రహ ఆవేశాలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే దీక్షను చేపడుతున్న యువకులు పలు సంఘాల నాయకులు సంబంధిత అధికారులు అధికారికంగా పెట్రోల్ బంకు నిర్మాణం ఆపేస్తామంటూ అని వెల్లడించే వరకు ఉద్యమాన్ని ఆపేది లేదని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని తెలిపారు.

# రాములు కుటుంబానికి రూ 5వేలు ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ నేత కొరసా రమేష్



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని అనంతారం గ్రామానికి చెందిన బుగ్గ రాములు ఇటీవల అనారోగ్యంతో మరణించారు. అనారోగ్యంతో మరణించిన బుగ్గ రాములు కుటుంబాన్ని మండల కాంగ్రెస్ పార్టీ నాయకుడు కొరసా రమేష్ పరామర్శించి రూ 5 వేలు ఆర్థిక సహాయం చేసారు. కాంగ్రెస్ పార్టీ రాములు కుటుంబాన్ని ఆదుకుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉసికల వెంకటేశ్వర్లు, బండారు పుల్లారావు, కల్తీ హనుమంతరావు, ఏసం పాపారావు, పూనం పెద్ద నరసింహారావు, కుంజ సతీష్, కొడెం మహేష్, పాల్గొన్నారు.

## ట్రై కార్ చైర్మన్‌ను కలిసిన యువ నాయకుడు పెద్దిరెడ్డి



**చర్ల, సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్ర గిరిజన కో-ఆపరేటివ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్, ట్రైకార్ చైర్మన్ డాక్టర్ తేజావత్ బెల్లయ్య నాయక్ ని భద్రాచలం నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు బోరా పెద్దిరెడ్డి శుక్రవారం హైదరాబాద్ లోని దామోదర సంజీవయ్య భవన్ నందు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో గిరిజనుల అభివృద్ధి కోసం ప్రత్యేకంగా ట్రైకార్ యూనిట్లు మంజూరు చేయాలని, పూర్తి ఏజెన్సీ ప్రాంతమైన భద్రాచలం నియోజకవర్గంలోని అటవీ గ్రామాలలో నివసిస్తూ గొత్తి కోయలు అని పిలవబడుతున్న ఆదివాసీలకు ధ్రువీకరణ పత్రాలు లేక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని బెల్లయ్య నాయక్ కు తెలిపి వలస ఆదివాసీల పిల్లలు చదువుకునేందుకు వీలుగా కుల ధ్రువీకరణ పత్రాలు మంజూరు చేసేందుకు కృషి చేయాలని ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని పెద్దిరెడ్డి కోరారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు



**కొత్తగూడెం అర్బన్, సూర్య(మేజర్ న్యూస్) -** ప్రభుత్వ జూనియర్ కళాశాలల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు మంద నాగకృష్ణ , బయ్య అభిమన్యు కోరారు. శుక్రవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక కొత్తగూడెం ప్రభుత్వ జూనియర్ కళాశాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు. కళాశాలలలో విద్యను అభ్యసిస్తున్న సైన్స్ విద్యార్థులకు సరైన ప్రయోగశాలలు లేకపోవడంతో వారు ప్రయోగాలు చేయడంలో వెనుకంజలో ఉన్నారన్నారు. విద్యా సంవత్సరం ప్రారంభమై నెల గడుస్తున్నప్పటికీ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయడంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని వారు ఖండించారు. కళాశాలలలో మరుగుదొడ్లు, ప్రహరీగోడలు సరిగ్గా లేక విద్యార్థుల నానా అవస్థలు పడుతున్నారు. వర్షాకాల నేపథ్యంలో కళాశాలల భవనములు శిథిలావస్థలో ఉండుట కారణంగా గోడలు తడిచి విద్యార్థులు కరెంట్ షాక్కు గురయ్యే అవకాశాలు ఉన్నాయని వాటి స్థానంలో అదనపు గదులు అదన భవనాలు నిర్మించాలని వారు అధికారులను డిమాండ్ చేశారు. ఇన్ని సమస్యల వలయంగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఉండట కారణంగా విద్యార్థులు వీటిలో చేరడానికి ఎక్కువగా మొగ్గుచూపడం లేదని , సమస్యలను పరిష్కరించని పక్షాన ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలను నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ కొత్తగూడెం టౌన్ నాయకులు సాయి సంతోష్ , కళాశాల నాయకులు అంజి , విగ్నేష్ , భరత్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాందాస్ నాయక్ ను కలసిన నర్సాపురం గ్రామస్తులు

### గ్రామ సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తెచ్చిన నాయకులు



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్ )** వైరా నియోజకవర్గ శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ ను పడమట నర్సాపురం గ్రామస్తులు శుక్రవారం వైరా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు. నర్సాపురం గ్రామ నాయకులు, గ్రామస్తులతో ఎమ్మెల్యే భేటీ అయ్యారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి,స్థానిక సమస్యలను నాయకులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. నర్సాపురం గ్రామంలో నెలకొన్న ప్రధాన అవసరాలను,మౌలిక సదుపాయాల కల్పన,సంక్షేమ పథకాల అమలు,యువతకు ఉపాధి అవకాశాలపై ఎమ్మెల్యే రాందాస్ నాయక్ దృష్టికి తీసుకెళ్లారు. ఎమ్మెల్యే గ్రామ నాయకులు సూచించిన అంశాలను సావధానంగా విని గ్రామాభివృద్ధికి ప్రజల సంక్షేమానికి కృషి చేస్తానని,గ్రామ ప్రజలకు తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని పేర్కొన్నారు. త్వరలో రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కొరకు పార్టీ నాయకులు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు. సహనంతో పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాలని నాయకులు సమిష్టిగా స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం అవ్వాలని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి,గ్రామ ప్రజల ఆకాంక్షలను నెరవేర్చడానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే రాందాస్ నాయక్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు లేళ్ల గోపాలరెడ్డి,బాదావత్ హరీష్,గోసు రామారావు,తెల్లబోయిన మల్లికార్జున్ రావు, నరసింహారావు,ముమ్మ శ్రీనివాసరావు,వెలగా తిరుపతిరావు,కొదుమూరి సతీష్, పదిమల చందర్రావు, దామర్ల శ్రీకాంత్,కోటేరు సత్యం,మొగిలిచర్ల సాయి, మంచినీళ్ల రమేష్, ఉగ్గం రామకృష్ణ,సయ్యద్ ముస్తఫా,మాలోత్ నగేష్, పెంటి నాగేశ్వరరావు, పెనబోయిన నవీన్, దామర్ల రామకృష్ణ సయ్యద్ జై లాలి, పుప్పాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లందులో ఈ నెల 16న రాయల చంద్రశేఖర్ ప్రథమ వర్ధంతి సభ

### ముద్ద బిక్షం సిపిఐ (ఎంఎల్)మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి

**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** పాల్వంచలో స్థానిక టియుసిఐ కార్యాలయంలో ఈనెల 16న జరిగే రాయల చంద్రశేఖర్ వర్ధంతి సభను, స్థూపా ఆవిష్కరణ జయప్రదం చేయాలని వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ పార్టీ జిల్లా కార్యదర్శి ముద్దా బిక్షం మాట్లాడుతూ రాయల చంద్రశేఖర్ తాను నమ్మిన సిద్ధాంతం కోసం అలుపెరగని పోరాటం నిర్వహించాడన్నారు. చంద్రశేఖర్ అన్న విద్యార్థి దశ నుంచి విప్లవ రాజకీయాలకు ప్రభావతుడయ్యాడు, శ్రీకాకుళ పోరాటాల వెలువ, కమ్యూనిస్టు కుటుంబ నేపథ్యం, వాళ్ళ అన్న రాయల సుభాష్ చంద్రబోస్ (రవన్న) స్ఫూర్తితో పని చేశాడన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లోని గోదావరి జిల్లాలకు అలాగే ముఖ్యంగా ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏజెన్సీ ప్రాంతంలో అందరికీ సుపరిచితుడు. రెండు దశాబ్దాలుగా అజ్ఞాత జీవితం గడిపాడు అని తాను మరణించే వరకు పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడే లీగల్ ఆర్గనైజేషన్ లో పార్టీ అభివృద్ధికి, విస్తరణకు కృషి చేశాడన్నారు. వేల ఎకరాల పోడు భూములను సాగులోకి వచ్చేలా పార్టీ ఆధ్వర్యంలో జరిగిన పోరాటంలో ముందు వరుసలో నిలబడ్డాడు అన్నారు. విప్లవ పార్టీల సిద్ధాంతాలు విభేదాలతో పలు దఫాలుగా విడిపోయిన సందర్భంలో ప్రజా పందా రాజకీయాల వైపు దృఢంగా నిలబడి ఇతర విప్లవ సంస్థల దాడులను, అనేక మంది శత్రుదాడులను తిప్పికొట్టి ప్రజలకు అండగా నిలబడ్డాడన్నారు. అలాంటి గత సంవత్సరం ఇదే నెలలో మరణించి సంవత్సరం అయిన సందర్భంగా ఆ అమరవీరుని జ్ఞాపకార్థం ఈ నెల 16న ఇల్లందులో స్థూపావిష్కరణ ఉంటుందని, అలాగే వేలాది మందితో బహిరంగ సభ జరుగుతుందని, ఈ బహిరంగ సభకు పాల్వంచ ప్రాంతం నుండి అశేష ప్రజానీకం పాల్గొని ఈ బహిరంగ సభను జయప్రదం చేయాలన్నారు. ఈ బహిరంగ సభకు ముఖ్య వక్తలుగా సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆల్ ఇండియా కార్యదర్శి ప్రదీప్ సింగ్ ఠాగూర్ అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోటు రంగారావు, ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య, హాజరవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ పాల్వంచ డివిజన్ కార్యదర్శి, జిల్లా నాయకులు, గోకినపల్లి ప్రభాకర్, నూపా భాస్కర్, కల్లూరి కిషోర్, పట్టణ కార్యదర్శి రాయబారపూ వెంకటేశ్వర్లు, టియుసిఐ జిల్లా ఉపాధ్యక్షుడు గోనెల రమేష్, జిల్లా నాయకులు వేల్పుల రమేష్, కుంజా భాస్కర్, తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఫారెస్ట్ అధికారులు నిర్లక్ష్యం విడనాడాలి



ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికుల నిరసన

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్) -** సింగరేణిలో పనిచేస్తున్న గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులకు పెండింగ్ లో ఉన్న సీఎంపిఎఫ్ పాస్బుక్కులను తక్షణమే అప్డేట్ చేసి ఇవ్వాలని సీఎంపిఎఫ్ కార్యాలయం నుండి రిపోర్టులు వచ్చినప్పటికీ సీఎంపిఎఫ్ వివరాలను పాస్ పుస్తకాల్లో అప్డేట్ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న సింగరేణి ఫారెస్ట్ విభాగం అధికారులు నిర్లక్ష్యం విడనాడాలని సింగరేణి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్-ఏఐటీయూసీ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కె డబ్ల్యూ కిష్టాఫర్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం కొత్తగూడెం ఇల్లందు బంగ్లోస్ వద్ద ఫారెస్ట్ అధికారుల నిర్లక్ష్యాన్ని నిరసిస్తూ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో కాంట్రాక్ట్ కార్మికులు నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ గతంలో కంటే భిన్నంగా ప్రస్తుతం ఉన్న సింగరేణి ఫారెస్ట్ విభాగం అధికారులు కాంట్రాక్ట్ కార్మికుల సమస్యల పట్ల చాల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సీఎంపీఎఫ్ కమిషనర్ తో దగ్గర చర్చించే గత 15 రోజుల క్రితం సీఎంపిఎఫ్ వివరాలను తెప్పించడం జరిగిందని, వాటిని కాంట్రాక్ట్ కార్మికుల సీఎం పిఎఫ్ పాసు పుస్తకాల్లో నమోదు చేసి ఇవ్వాలని అనేకమార్లు విన్నవించినప్పటికీ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. ఈ విషయంలో గార్డెనింగ్ కాంట్రాక్ట్ కార్మికులు సింగరేణి అన్ని భాగాల కాంట్రాక్ట్ కార్మికులకు సీఎంపిఎఫ్ పాస్ బుక్ లో వచ్చి తమకు రాకపోవడం పట్ల తీవ్ర ఆందోళన చెందడానికి ఫారెస్ట్ అధికారులే కారణమని ఆరోపించారు. అనేక సంవత్సరాల పోరాటాల ఫలితంగా నర్సరీ కాంట్రాక్ట్ కార్మికులకు చట్టబద్ధంగా ఈ సంవత్సరం మార్చి 1వ తేదీ నుండి కనీస వేతనాలు, సీఎంపిఎఫ్, బోనస్, హాస్పటల్ సౌకర్యం, బ్యాంకు ద్వారా వేతనాలు చెల్లించడం తదితర విషయాల గురించి సర్కులర్ ఉన్నప్పటికీ అమలు చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని దీనిపై ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు డి వెంకటేశ్వర్లు, ఆర్ రాము,కె శేఖర్,విష్ణు, టి రమేష్,షేక్ అన్వర్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా పంచామృతాభిషేకము





**పాల్వంచ,సూర్య(మేజర్ న్యూస్)-** మండలపరిధిలోని కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో శుక్రవారం పురస్కరించుకొని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి ఆదేశముల మేరకు అమ్మవారికి పంచామృతములతో వైభవముగా అభిషేకము నిర్వహించారు. ముందుగా మేళతాళాలతో దేవస్థాన అర్చకులు, భక్తులు జన్మస్థలం వద్ద ఉన్న అమ్మవారికి పంచామృతాలు, పసుపు, కుంకుమ, గాజులు, హారతి సమర్పించి అనంతరం దేవాలయంలోని అమ్మవారి మూలవిరాటు పంచామృతాలతో అభిషేకం అనంతరం పంచ హారతులు, నివేదన, నీరాజన మంత్రపుష్పం తదితర పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పూజలలో పాల్గొని తీర్థప్రసాదములు స్వీకరించారు.



### పెద్దమ్మతల్లిని దర్శించుకున్న జెడ్.పి. సి.ఈ.ఓ , పాల్వంచ మున్సిపల్ కమీషనర్

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో అమ్మవారిని ఉదయం జిల్లా ప్రజా పరిషత్ సి.ఈ.ఓ నాగలక్ష్మి, పాల్వంచ మున్సిపల్ కమిషనర్ సుజాత దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారికి పూజల అనంతరం వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రం, ప్రసాదంను అందజేశారు. అనంతరం దేవస్థాన ఆవరణలో మొక్కలు నాటి, ఇంకుడు గుంత ఏర్పాటుకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమాలలో ఎంపిడిఓ విజయభాస్కర్ రెడ్డి, డి. ఈ రామకృష్ణ, ఎపిఓ పోరండ్ల రంగా, దేవస్థాన పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, అడుసుమిల్లి సాయిబాబా, పెండ్లి రామిరెడ్డి, శ్రీ చెవుగాని పాపారావు, శనిగారపు శ్రీనివాసరావు , సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.